తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
17 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 43
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## నగరంలో డెంగ్యూ..గున్యా వ్యాప్తి

### అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక

హైదరాబాద్, నగర ప్రజల్లో డెంగ్యూ గుబులు రేపుతోంది. ఈ జ్వరాలే చికున్‌గున్యాకు దారి తీస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ట్రాపికల్ ఫీవర్ ప్యానెల్ పరీక్షల్లో ఇది నిర్ధారణ అయ్యిందని అంటున్నారు. ఇటీవల అధికంగా జ్వరం, కీళ్లనొప్పులు ఉన్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, వారిలో పలువురికి చికున్‌గున్యా ఉన్నట్లు తేలింది. దీంతో పలువురు కీళ్ల నొప్పుదు, కండరాల నొప్పులతో ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఏడిస్ ఈజిప్టి దోమ రెండు రకాల వ్యాధులకు కారణమమవుతోంది. ఈ దోమ కాటుతో డెంగ్యూ జ్వరం వస్తుందని అందరికీ తెలిసిందే. అయితే, ఈ వ్యాధి లక్షణాలు ముదిరి చికున్ ÷-గున్యాగా మారుతోంది. అకస్మాత్తుగా జ్వరం రావడం, తలనొప్పి, కళ్ల కింద

-మిగతా 2 లో



## కవితకు అస్వస్థత

- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

తరంగాలు-న్యూఢిల్లీ,

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం మధ్యాహ్నం వరకూ కూడా ఆరోగ్యంగానే ఉన్న ఆమె ఒక్కసారిగా అనారోగ్యంగా ఉన్నట్లు తీహార్ జైలు సిబ్బంది.. ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన జైలు నుంచి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం దీన్ దయాల్ ఆస్పత్రిలో కవితకు చికిత్స అందిస్తున్నారు. అయితే కవితకు ఏమైంది..? ఏ విషయంలో ఆస్పత్రికి తీసుకెళ్లారనే దానిపై ఇంతవరకూ క్లారిటీ రాలేదు. ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులెటిన్ రిలీజ్ చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. దీంతో పాటు ఆస్పత్రి

-మిగతా 2 లో



## ప్రజలతో మమేకం కండి



- మానవీయ కోణంలో చర్య తీసుకోండి
- తెలంగాణ సంస్కృతిలో మీరూ భాగస్వామ్యం కండి
- ప్రజలకు కళ్లు చెవుల్లాగా మెదలండి
- క్షేత్రస్థాయి పర్యటనలతోనే సమస్యలకు పరిష్కారం
- కలెక్టర్ల సదస్సులో సిఎం రేంవత్ సూచన

IAS

తరంగాలు-హైదరాబాద్,

ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరేనని కలెక్టర్లతో సిఎం రేవంత అన్నారు. .. కలెక్టర్లలో వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చినవారు ఉన్నారు కనుక ప్రజల మనసెరిగి ప్రవర్తించాలని అన్నారు. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చొరవ తీసుకోవాలని అన్నారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు లబ్ది చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ సంస్కృతిలో

-మిగతా 2 లో

## అందరికీ ఆరోగ్యశ్రీ

- రేషన్ కార్డు లేకున్న ఆరోగ్యశ్రీ
- అందరికీ వర్తించేలా సవరణలు
- డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయండి
- అధికారులకు సిఎం రేవంత్ ఆదేశాలు

2





## వరంగల్ డిక్లరేషన్‌కు భిన్నంగా మార్గదర్శకాలు

- రుణమాఫీ నిబంధనలపై ఎంపి అరుణ మండిపాటు

తరంగాలు-హైదరాబాద్,

రేవంత్ సర్కార్ విడుదల చేసిన రుణమాఫీ మార్గదర్శకాలపై పార్లమెంట్ సభ్యురాలు డీ.కే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... రుణమాఫీ అమలులో కాంగ్రెస్ మరోసారి రైతులను మోసం చేసిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటలను మర్చిపోయి ఇప్పుడు షరతులు అంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఇలాంటి నిబంధనలు లేకుండా ఇస్తామన్నారని... ఇప్పుడేమో రేషన్ కార్డు ఉంటేనే ఇస్తామంటూ లేనిపోని

-మిగతా 2 లో



## స్కానింగ్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు

### రాష్ట్ర మానిటరింగ్ కమిటీ బృందం చర్యలు

వరంగల్,

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశానుసారం హనుమకొండలోని పలు స్కానింగ్ సెంటర్లలో రాష్ట్ర మానిటరింగ్ కమిటీ బృందం డాక్టర్ జమున దేవి గారు, డాక్టర్ బిందు శ్రీ లు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ

-మిగతా 2 లో

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటేయండి

- ఫిరాయింపులను కట్టడి చేయాల్సిందే
- సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించండి
- స్పీకర్‌ను కలిసిన బిఆర్ఎస్ బృందం




తరంగాలు-హైదరాబాద్,

పార్టీ ఫిరాయింపుదారులపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, పార్టీలో ఎమ్మెల్యేల బృందం స్పీకర్‌ను కలిశారు. ఈ మేరకు స్పీకర్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..తమ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు పార్టీ మారారని తెలిపారు. స్పీకర్ ఆరు మాసాల్లోపు పార్టీ ఫిరాయింపుల

-మిగతా 2 లో

## కేంద్ర బడ్జెట్ కార్యక్రమాలు షురూ

### -హల్వా తయారీలో పాల్గొన్న నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ,

ఏటా కేంద్ర బ్జడెట్ ప్రవేశపెట్టేందుకు ముందు జరిగే హల్వా వేడుక నేడు జరిగింది. కేంద్ర బడ్జెట్ 2024 రూపకల్పన ఆఖరు దశకు రావడంతో ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లోని బడ్జెట్ ప్రెస్ వద్ద హల్వా వేడుకను ఆర్థిక మంత్రిత్వశాఖ నిర్వహించింది.

-మిగతా 2 లో

## సుప్రీం కోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులు



న్యూఢిల్లీ,

సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా కోటీశ్వర్ సింగ్, ఆర్.మహాదేవన్ ల నియామకాన్ని కేంద్రం ప్రకటించింది. జస్టిస్ కోటీశ్వర్ సింగ్ జమ్మూకశ్మీర్, లడఖ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తుండగా, ఆర్. మహాదేవన్ మద్రాస్ హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్నారు. సింగ్ గత ఫిబ్రవరిలో ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆయన ఫిబ్రవరి 15, 2023న ప్రమాణ స్వీకారం చేశారు. ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయిన మొదటి వ్యక్తి ఆయన. జస్టిస్ ఆర్. మహాదేవన్ మద్రాసు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, వెనుకబడిన తరగతికి చెందినవారు. మద్రాసు లా కాలేజీలో లా

-మిగతా 2 లో

# కవితకు అస్వస్థత

(మొదటి తరువాయి)

సూపరిడెంట్.. వైద్య బృందం కలిసి మీడియాతో మాట్లాడే ఛాన్స్ ఉందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఢిల్లీలోని బీఆర్ఎస్ నేతలను ఆస్పత్రికి పంపి.. ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అగ్రనేతలు కోరారు. దీంతో గులాబీ నేతలు దీన్ దయాల్ ఆస్పత్రికి వెళ్తున్నారు. ఇవాళ రాత్రికి బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావులు ఢిల్లీకి వెళ్లడానికి సన్నాహాలు చేస్తున్నట్లుగా తెలిసింది. హెల్త్ బులెటిన్‌ను బట్టి ఢిల్లీకి వెళ్లాలా..? వద్దా..? అనేది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. మరోవైపు.. టీవీలు, సోషల్ మీడియాలో వార్తలు చూసిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు, అభిమానులు కంగారుపడుతున్నారు. కవిత ఆరోగ్యంగా ఉండాలని కార్యకర్తలు దేవుడిని ప్రార్థిస్తున్నారు. ఇక సోషల్ మీడియా వేదికగా అయితే.. 'గెట్ వెల్ సూన్ అక్కా..' అంటూ పెద్ద ఎత్తున కామెంట్స్ చేస్తున్నారు.

# నగరంలో డెంగ్యూ..గున్యా వ్యాప్తి

(మొదటి తరువాయి)

వాపు, చర్మంపై రాషెస్ ఏర్పడటం డెంగ్యూ ఫివర్ లక్షణాలు. విపరీతమైన జ్వరం, కడుపునొప్పి, తరచూ వాంతులు రావడం, ముక్కు నుంచి రక్తం కారడం, తీవ్రమైన అలసట,ప్లేట్‌లెట్స్ కౌంట్ తగ్గడం వంటివి చికున్‌గున్యా లక్షణాలు.అయితే, డెంగ్యూ సోకిన చాలా మందిలో ఆ వ్యాధిని ఎదుర్కొనేందుకు అవసరమైన రోగనిరోధక శక్తిని పెంపొందించే యాంటీబాడీలు ఉంటాయని నల్లకుంటలోని ఫీవర్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. కానీ, చికున్ గున్యా వైరస్ ను ఎదుర్కొనేంతగా శరీరంలో యాంటీబాడీలు ఉండవని అంటున్నారు. అటువంటి వారు ఏడిస్ ఈజిప్టి దోమ కాటుతో చికున్ గున్యాకు గురయ్యే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. జ్వరంతో పలువురికి డెంగ్యూ పరీక్షలో నెగెటివ్ గా వస్తున్నప్పటికీ.. ఇతర లక్షణాలు ఉన్నట్లైతే చికున్‌గున్యాగా నిర్ధారించి చికిత్సలు అందిస్తున్నట్లు వివరించారు. నగరంలో గత పక్షం రోజులుగా ప్రతిరోజూ 3 నుంచి -4 చికున్ గున్యా కేసులు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. చికున్‌గున్యా సోకిన వారికి భవిష్యత్తులో దీర్ఘకాలిక ఆర్థ రైటిస్ వచ్చే ప్రమాదం ఉందని అభిప్రాయపడుతున్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో కాలనీలు, బస్తీల్లో దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్‌చర్యలను జీహెచ్‌ఎంసీ ముమ్మురం చేయాలని, ప్రజలు సైతం పరిసరాల్లో నీరు నిల్వకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు. ఆలస్యం చేయకుండా దోమల నివారణకు పూనుకోవాల్సి ఉంది. అలాగే డెంగ్యూ, చికెన్ గున్యాలకు చికిత్స తీసుకోవాలి.

# వరంగల్ డిక్లరేషన్‌కు భిన్నంగా మార్గదర్శకాలు

(మొదటి తరువాయి)

కండిషన్స్ అంటున్నారన్నారు. ఎన్నికలకు ముందు మోసపూరిత హామీలతో ఓట్లేయించుకున్నారని.. ఇప్పుడు అమలు చేయమంటే మార్గదర్శకాల పేరుతో మమ అనిపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి షరతులు ఉండవు అని ఆనాడు చెప్పునోళ్లు ఇప్పుడు అమలు చేయమంటే జిల్లాలు తిరిగి సూచనలు తీసుకుంటున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్ ఇచ్చినప్పుడు ఇలానే జిల్లాల వారీగా ఎందుకు ప్రజల సలహాలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఆగస్టు 15 వరకు టైం తీసుకున్నారని... ఆరు గ్యారంటీలు అంటూ ఇప్పటికే ప్రజలను కాంగ్రెస్ నిండా ముంచిందన్నారు. ఏ ఒక్క హామీ కూడా ఇప్పటి వరకు పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. ఒక్క ఆర్టీసీ బస్‌లో ఫ్రీ ప్రయాణం అంటున్నప్పటికి.. ఆ ఫ్రీ బస్‌తో కూడా మహిళలు హ్యాపీగా లేరన్నారు. ఇప్పటి వరకు రూ. 4000 పెన్షన్ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ మాటల గారడీ చేస్తోంది తప్పితే.. రేవంత్ సర్కారు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. ఆరోజు బీజేపీ స్పష్టంగా ఇదే విషయాన్నీ చెప్పినా నమ్మలేదన్నారు. కాంగ్రెస్ ప్రభిత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పుర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేసే వరకు కాంగ్రెస్‌ను వదిలే ప్రసక్తే లేదని అన్నారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేసే వరకు రైతుల తరపున బీజేపీ పోరాడుతుందని.. అప్పటి వరకు రేవంత్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎంపీ డీకే అరుణ స్పష్టం చేశారు.

# స్కానింగ్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు

(మొదటి తరువాయి)



నియంత్రణ చట్టం నియమాలను పాటిస్తున్న తీరు, అనుమతి పత్రాలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణహత్యలు చట్టారీత్యా నిషేధమని ఇందుకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాలికల నిష్పత్తి తగ్గుతున్న నేపథ్యంలో ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని తమ తనిఖీలోని విషయాలను కమిషనర్ కుటుంబ సంక్షేమ శాఖ అధికారికి అందజేస్తామన్నారు. స్కానింగ్ వచ్చిన గర్భిణీ స్త్రీలతో, వారి సహాయకులతో మాట్లాడి వారు వచ్చిన వివరాలను, రిఫర్ చేసిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిఫర్ ల స్లీప్ లోని పూర్తి వివరాలను నింపి ఫామ్ ఎఫ్ తో పాటు భద్రపరచాలన్నారు. వారి తో పిహెచ్‌ఎన్ మంగమ్మ, డిఈఓ సందీప్ లు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకం కండి

(మొదటి తరువాయి)

భాగస్వామ్యమైతేనే సరైన సేవలు అందించవచ్చన్నారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోండి. ఏసీ గదులకే పరిమితమైతే మీకు కూడా సంతృప్తి ఉండదు. డిసెంబర్ 24న కలెక్టర్లతో తొలిసారి భేటీ నిర్వహించాం. ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించి లబ్దిదారులను గుర్తించాలని ఆదేశించాం. ఎన్నికల కోడ్ ముగియగానే కలెక్టర్ల బదిలీలు నిర్వహించాం. కలెక్టర్లలో వివిధ రాష్ట్రాలనుంచి ఇక్కడికి వచ్చినవారున్నారు. తెలంగాణ సంస్కృతిలో భాగస్వామ్యమైతేనే సరైన సేవలు అందించవచ్చు. తెలంగాణను మీ సొంత రాష్ట్రంగా భావించి పనిచేయాలి. ప్రజలకు లబ్ది చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు ఉండాలి. ప్రజలు ఎప్పుడూ గుర్తుపెట్టుకునేలా పనిచేయాలని రేవంత్ అన్నారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించనున్నారు. 9 కీలక అంశాలతో ప్రభుత్వం ఎజెండా రూపొందించింది. ప్రజాపాలన, ధరణి, వ్యవసాయం – కాలానుగుణ పరిస్థితులు, ఆరోగ్యం – సీజనల్ వ్యాధులు, వన మహోత్సవం, మహిళా శక్తి, విద్య, శాంతి భద్రతలు – ఇతర భద్రతాపరమైన అంశాలు, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం తదితర అంశాలను అందులో ఉన్నాయి. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు.. పలు ముఖ్యమైన అంశాలపై అధికారులు వ్యవహరించాల్సిన తీరుపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించి నిజమైన లబ్దిదారులను గుర్తించాలని ఆ సమావేశంలో ఆదేశించామని తెలిపారు. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో మీ నిర్ణయాలు ఉండాలి. ఒక శంకరన్, ఒక శ్రీధరన్‌లా సామాన్య ప్రజలు ఎప్పుడూ గుర్తు పెట్టుకునేలా మీరు పనిచేయాలి. క్షేత్ర స్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోండి.. మీ ప్రతీ చర్య ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు తెలిసేలా ఉండాలి. ఈ ప్రజా ప్రభుత్వంలో పారదర్శక ప్రజాహిత పాలన అందించాలి. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత మీపైనే ఉంది. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే' అని సీఎం స్పష్టం చేశారు. ప్రతీ పేద విద్యార్థి కోసం ప్రభుత్వం ప్రతీ నెలా రూ.85వేలు ఖర్చు పెడుతోందన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యా వ్యవస్థ అత్యంత కీలకమన్నారు. విద్యావ్యవస్థ దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ స్కూళు,, ప్రభుత్వ ఆసుపత్రులను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలన్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు బదిలీ అయితే.. విద్యార్థులు సొంత కుటుంబ సభ్యుడిలా స్పందించారని... అలాగే కలెక్టర్లు బదిలీ అయినా ప్రజల నుంచి అలాంటి స్పందన వచ్చేలా పనితనం ఉండాలని తెలిపారు. ప్రజావాణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఆరు గ్యారంటీలను పారదర్శకంగా అమలు చేసే బాధ్యత కలెక్టర్లపైనే ఉందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు విశ్వాసం కల్పించాలని కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, సిఎస్ శాంతి కుమారి, వివిధ జిల్లాల కలక్టర్లు,ఎస్పీలు, ఇతర ఉన్నతస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అందరికీ ఆరోగ్యశ్రీ

**-రేషన్ కార్డు లేకున్న ఆరోగ్యశ్రీ**
**-అందరికీ వర్తించేలా సవరణలు**
**-డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయండి**
**-అధికారులకు సిఎం రేవంత్ ఆదేశాలు**

హైదరాబాద్,

తెలంగాణలో అవసరం ఉన్న అందరికీ ఆరోగ్య శ్రీసేవలు అందేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేవలం రేషన్ కార్డు ఉన్న వాళ్లకే ఆరోగ్యశ్రీ సేవలు అందించొద్దని అందరికీ సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్య శాఖపై సమీక్షలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణలో రేషన్ కార్డు లేకపోయినా సరే ఆరోగ్యశ్రీ సేవలు అందాలని ఆ దిశగా విధి విధానాలు రూపొందించాలని రేవంత్ రెడ్డి సూచించారు. రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ కార్డుకు లింకు పెట్టొద్దన్నారు. తెలంగాణలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని... ఆర్ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలని కూడా సూచించారు. దీనిపై అధ్యయనం చేసి కొత్త జీవో విడుదల చేయాలన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు సీఎం. రూరల్ ఏరియాలో పనిచేసే వైద్యులకు పారితోషకం ఎక్కువ అందించి ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని కూడా చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతీ బెడ్‌కు ఒక సీరియల్ నెంబర్ ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయం అందేలా కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. హాస్పిటల్స్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండేలా చూడాలన్నారు. ఇదిలావుంటే ఆరోగ్య శ్రీకి రేషన్ కార్డుతో పని లేకుండా చేసిన సీఎం మిగతా వాటికి కూడా ఇదే సూత్రం వర్తింప జేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు. ముఖ్యంగా రైతు రుణమాఫీకి కూడా రేషన్ కార్డు ఇతర పత్రాలు లేకుండానే ఇవ్వాలని సూచించారు. రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలని అన్నారు. రేషన్ కార్డుకు ఆరోగ్య శ్రీ లింకు పెట్టవద్దని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నాం. ఇదే సూత్రాన్ని రైతు రుణమాఫీకి వర్తింపజేయాలనీ రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నా. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా పాస్ బుక్ నే రుణమాఫీ కి ప్రామాణికంగా?

# పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటేయండి

(మొదటి తరువాయి)

ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. మణిపూర్‌లో ఓ ఎమ్మెల్యేను అలాగే డిస్ క్వాల్గి÷ చేశారని తెలిపారు. అనర్హతపై నిర్ణయాధికారం స్పీకర్‌కే ఉన్నప్పటికీ మూడు నెలల లోపు నిర్ణయం తీసుకోవాలని చెప్పిందని కేటీఆర్ అన్నారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుని రాహుల్ గాంధీ ఫోజులు కొడుతూ.. బయట ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. హర్యానాలో కాంగ్రెస్ ఎమ్మెల్యే బీజేపీలో చేరితే అక్కడ ఫిరాయింపులపై కాంగ్రెస్ పోరాడుతోందని అన్నారు. గోవాలో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పార్టీ మారబోమని ప్రమాణం చేయించారన్నారు. పార్టీ ఫిరాయింపులు అనైతికమని స్పీకర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారన్నారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని పిటిషన్ ఇచ్చామని కేటీఆర్ తెలిపారు. స్పీకర్ ఆ పది మందిపై అనర్హత వేటు వేస్తారని నమ్మకం ఉందన్నారు. కడియం శ్రీహరి ముందు నుంచే కోవర్ట్‌గా ఉన్నారని అనుమానం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఓడిపోయిన అభ్యర్థులు కార్యక్రమాలు చేస్తున్నారని.. అధికారులు వారిని స్టేజి మీద కూర్చోబెడున్నారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. పార్టీ ఫిరాయించిన వారిపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కోరారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ... పార్టీ కండువాలు కప్పుకుని ఓడిన అభ్యర్థులు చెక్కులు పంపిణీ చేస్తున్నారన్నారని సబిత అన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు రివ్యూ చేస్తే వచ్చే అధికారులను సస్పెండ్ చేస్తున్నారని తెలిపారు. 'ఇదేనా ప్రజాస్వామ్యం.. పాలన ఎటువైపు పోతుంది' అని ప్రశ్నించారు. ప్రజల పక్షాన పోరాడితే కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. తమ హక్కులను పరిరక్షించాలని స్పీకర్‌ను కోరినట్లు తెలిపారు. భవిష్యత్‌లో ఇలా జరక్కుండా చూడాలని విజ్ఞప్తి చేశామని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నేత పద్మారావు అన్నారు. ప్రారంభాలకు, చెక్కుల పంపిణీకి ఓడిన అభ్యర్థులను అనుమతి ఇస్తున్నారన్నారు. మరి ఓడిన అభ్యర్థులను అసెంబ్లీలోకి కూడా అనుమతిస్తారా అని స్పీకర్‌ను అడిగినట్లు తెలిపారు. ÷ూగా... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో స్పీకర్‌ను పార్టీ ఎమ్మెల్యేలు కలిసి వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో ప్రోటోకాల్ పాటించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# కేంద్ర బడ్జెట్ కార్యక్రమాలు షురూ

(మొదటి తరువాయి)

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో పాటు సహాయ మంత్రి పంకజ్ చౌధురి ఈ వేడుకలో పాల్గొన్నారు. కేంద్ర బ్జడెట్ 2024ను జూలై 23న ప్రవేశపెట్టనున్న సంగతి తెలిసిందే. గత మూడు కేంద్ర బడ్జెట్ ల తరహాలోనే ఈసారి ప్రవేశపెట్టబోతున్న మధ్యంతర బడ్జెట్ 2024ను కూడా పేపర్ లెస్ గానే ప్రవేశపెట్టనున్నారు. అన్ని రకాల బ్జడెట్ డాక్యుమెంట్లు, వార్షిక ఆర్థిక నివేదిక, డిమాండ్ గ్రాంట్స్,౹÷నాన్స్ బిల్స్ వంటి అన్ని 'యూనియన్ బ్జడెట్ మొబైల్ యాప్'లో చాలా సులభంగా వీక్షించేందుకు అవకాశం ఉంటుంది. సాధారణ ప్రజలకు కూడా ఈ యాప్ ద్వారా బ్జడెట్ చూసే వీలుంటుంది. ఇంగ్లీష్, హిందీలో ఉన్న ఈ యాప్‌ను ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఫోన్లలో డౌన్ లోడ్ చేసుకోవచ్చు. వెబ్ పోర్టల్ నుంచి కూడా యాప్ డౌన్ లోడ్ చేసుకునే వీలుంది. పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ముగిసిన తర్వాత అన్ని రకాల బ్జడెట్ డాక్యుమెంట్లు ఈ యాప్‌లో అందుబాటులో ఉంటాయి.

# సుప్రీం కోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులు



(మొదటి తరువాయి)

డిగ్రీ పూర్తి చేసి 1989లో లాయర్‌గా ప్రాక్టీస్ చేయడం ప్రారంభించారు. 25 సంవత్సరాలు, ఆయన పరోక్ష పన్నులు, కస్టమ్స్,సెంట్రల్ ఎక్సైజ్ విషయాలపై దృష్టి సారించి సివిల్, క్రిమినల్ , రిట్ కేసులలో నైపుణ్యం సాధించారు. 2013లో మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు

# అసత్య ఆరోపణలు మానుకోవాలి

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**




ఆటో యూనియన్ లో పదవులు పేరు చెప్పుకొని మంత్రుల పేరు చెప్పుకొని ఆటో డ్రైవర్ల దగ్గర అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నాం అనే అసత్య ఆరోపణలు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు మానుకోవాలని తెలంగాణ స్టేట్ ఆటో డ్రైవర్స్ & వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు సిహెచ్.విప్లవ కుమార్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ కోరారు. స్థానిక రాపర్తి నగర్ నందు గల గ్రౌండ్ లో జరిగిన ఆటో డ్రైవర్ల సమావేశంలో మాట్లాడారు.ఇటువంటి సత్యదూరమైన ఆరోపణలు చేయడం ద్వారా మమ్మల్ని ఆటో కార్మికుల నుండి దూరం చేయలేరని ఖమ్మం నగరంలో ఉన్న అడ్డాలలో మేము ఎక్కడ వ్యక్తిగత అక్రమ వసూళ్లకు పాల్పడ్డామో నిరూపించాలని డిమాండ్ చేశారు ప్రతి సంఘానికి సభ్యత్వం అనేది ప్రామాణికం అని అందులో భాగంగానే సభ్యత నమోదు చేసామని తెలిపారు. నిత్యం ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్న మాపై బురదజల్లే కార్యక్రమం మానుకోవాలని అన్నారు.. సభ్యత్వం లో 50% ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు కు ఇవ్వడం లేదనే అక్కసుతో ఇలాంటి ఆరోపణలు చేసున్నారని ఇటువంటి ఆరోపణలు కార్మిక వర్గం నమ్మదని ఈ వాళ్లే బి ఆర్ ఎస్ నాయకులకు అమ్ముడుపోయి గతంలో ఆటో కార్మికులను ఇబ్బందులకు గురి చేసిన వారిని డ్రైవర్ల అభిప్రాయాలు కానీ ఆటో యూనియన్ కమిటీ అభిప్రాయం కానీ తీసుకోకుండా ఐ ఎన్ టి యు సి లోకి తీసుకురావాలని ప్రయత్నించారని దానిని వ్యతిరేఖించినందుకే మాపై కక్ష్య కట్టారని తెలిపారు గత నాలుగు నెలలు గా ఆటో యూనియన్ లో జరుగుతున్న పరిణామాలపై అనేక సార్లు జిల్లా కమిటీ దృష్టికి తీసుకుపోగా కనీసం వాటిపై విచారణ చేపట్టకుండా జిల్లా ఆటో యూనియన్ కమిటిని రద్దు పరిచారని అన్నారు.ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు చేయడం మూలంగానే మేము రాష్ట్ర కమిటీని సంప్రదించామని తెలిపారు.ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఉన్న పమ్మి వెంకటేశ్వరరావు సెంట్రల్ గవర్నమెంట్ పోస్టల్ ఉద్యోగం చేసుకుంటూ నిత్యం అడ్డాలలో సభ్యత్వం వసూళ్లు చేయాలని నగర అధ్యక్షకార్యదర్శులకు ఫోన్లు చేస్తూ ఇబ్బందులకు గురి చేశాడని సభ్యత్వం రుసుము ఇవ్వలేదు అని సమాధానం చెప్పక అడ్డాలలో ఆటో డ్రైవర్లు ప్రతి నెల ఉంచుకునే పొదుపు నుండి తీసి ఇవ్వాలని అడ్డా ప్రెసిడెంట్స్ ని ఒత్తిడి చేయండి అని చెప్పడంతో మాపై ఇలాంటి ఆరోపణలు చేసారని ఇప్పటికైనా ఆటో యూనియన్ కమిటిని జిల్లా ఐ ఎన్ టి యు సి గుర్తిస్తే ప్రతి లెక్క చెప్పడానికి మేము సిద్దంగా ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు సైదులు, నగర ప్రధాన కార్యదర్శి ఎ.ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, ఉపాధ్యక్షులు గయజ్ పాష,జానీ, సహాయ కార్యదర్శి నరసింహారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మ వెంకట్ నాయుడు, భూక్యా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని వెలువర్తి ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణిశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండున్నర ఏళ్ల వయసున్న పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి,వారికి ఆహ్లాదకర వాతావరణంలో పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని అంగన్వాడి కేంద్రంలో చేర్పించి వారి ఆరోగ్యం,విద్యపై దృష్టి సారించాలని కోరారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో నర్సరీ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపరాజుపల్లి అంగన్వాడీ టీచర్ సలిగంజి మణెమ్మ, చిత్తాపురం అంగన్వాడి టీచర్ ఆర్ మంజుల , ముద్దాపురం అంగన్వాడి టీచర్ పి సునిత, ఆశా వర్కర్లు కవిత,నీరజ ఆయా దేవేంద్ర,గర్భవతులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం ఎన్నికల హామీని విస్మరించి రైతులను మోసం చేసిందని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అనంతుల పాండు రంగా రెడ్డి అన్నారు. వారు మంగళవారం రోజు మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిజెపి కిసాన్ మోర్చా నాయకులతో కలిసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని అన్నారు.

## చైర్మన్ హెూదాలో మొదటిసారిగా రాయల ఖమ్మం రాక

**-ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు**
**-గిడ్డంగులను రైతులకు అందుబాటులోకి తెస్తా..రాయల నాగేశ్వరరావు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**





రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ హెూదాలో తొలి సారిగా ఖమ్మం వస్తున్న రాయల నాగేశ్వరరావు కు జిల్లా సరిహద్దు నేలకొండపల్లి మండలం పైనంపల్లి వద్ద కాంగ్రెస్ శ్రేణులు గజ మాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాయల మాట్లాడుతూ గిడ్డంగులను రైతులకు అందుబాటులోకి తీచుకొస్తా అన్నారు.తనపై నమ్మకం ఉంచి నాకు పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు జిల్లా మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను రైతు బిడ్డగా రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. మరిన్ని నూతన గిడ్డంగులు నిర్మించేందుకు కృషి చేస్తానని రాయల నాగేశ్వరరావు అన్నారు.అనంతరం భారీ బైక్ ర్యాలీతో నేలకొండపల్లి మీదుగా ముదిగొండ మండలం వెంకటాపురం లోని పంక్షన్ హాల్ కు చేరుకున్నారు. అక్కడ తన మాతృ మూర్తి రాయల కమలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఖమ్మం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి రెడ్డి భవన్ కు చేరుకున్న రాయల..అక్కడ కొద్ది సేపు కార్యకర్తలతో ముచ్చటించారు.అక్కడ నుంచి మామిళ్లగూడెం లోని వివిసి పంక్షన్ హాల్లో బంధు, మిత్రులు ఏర్పాటు చేసిన అభినందన సభలో రాయల పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులన్నిటిని భర్తీ చేయాలి

**-24 గంటల వైద్య సేవలను అందించాలి.**
**-సిపిఎం డిమాండ్**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు అన్నిటిని భర్తీ చేయాలని 24 గంటల వైద్య సేవలు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.సిపిఎం పోరుబాటలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి సర్వేనిర్వహించారు.ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ మండల కేంద్రమైన వలిగొండ పట్టణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముగ్గురు మెడికల్ ఆఫీసర్లు అవసరం ఉండగా కేవలం ఒక్కరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని ఖాళీగా ఉన్న రెండు డాక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,అదేవిధంగా ఆసుపత్రిలో మూడు మొదటి ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు ఖాళీగా ఉన్న నైట్ వాచ్మెన్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని స్వీపర్లు కేవలం ఒక్కరే ఉన్నారని నూతనంగా నిర్మించిన భవనంలో అదనంగా మరొక స్వీపర్ అవసరం ఉందని అదేవిధంగా మేల్ సూపర్వైజర్ ఖాళీగా ఉందని వెంటనే ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు నిత్యం వందలాది మంది ప్రజలు వైద్యం కోసం వస్తున్నారని నూతనంగా నిర్మించిన భవనంలో ప్రభుత్వం వెంటనే అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ముఖ్యంగా జనరేటర్ సౌకర్యం లేదని,వేటింగ్ చైర్స్ లేకపోవడం వల్ల వైద్యం కోసం వచ్చే మహిళలు,వృద్ధులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వెంటనే వెయిటింగ్ చైర్స్ లను ఏర్పాటు చేయాలని కోరారు.వర్షంతో కురుస్తున్న పాత హాస్పటల్ భవనాన్ని వెంటనే తొలగించి అదనంగా ఆ స్థలంలో నూతన హాస్పిటల్ భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సర్వే కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసునరసింహ,సిపిఎం నాయకులు రాధారపు మల్లేశం,వేముల లక్ష్మయ్య,దేశపాక యాదయ్య,పోలేపాక గణేష్,స్థానికులు ఎదురుగట్ల యాదగిరి, పోలేపాకశ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొల్లూరు శ్రీకాంత్ మాదిగ జన్మదిన వేడుకలు

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో స్థానిక రహదారి బంగ్లాలో ఎమ్మార్పీఎస్ మోటకొండూర్ మండల కార్యదర్శి కొల్లూరు శ్రీకాంత్ మాదిగ జన్మదినం సందర్భంగా శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొట్ల శంకర్ మాదిగ. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు కూరెల్ల రమేష్ మాదిగ,డప్పు వీరస్వామి, బొట్ల శ్రీనివాస్, బుషి, మహేష్, క్యాసగళ్ళ రమేష్, బైరపాక నాగరాజు, సంఘీ స్వామి, కొల్లూరు శ్రీకాంత్, ముడుగుల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయాలి

**-బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ ఆత్మకూరు (ఎం)మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఎటువంటి షరతులు లేకుండా మాఫీ చేయాలి. ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి కండిషన్ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారి సత్యనారాయణ, మండల కార్యదర్శి బూడిద నరసింహ గౌడ్, ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మధు, మండల సోషల్ మీడియా కన్వీనర్ సాయి, బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, సీనియర్ నాయకులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ టాక్స్ కట్టాలని రూ.16 వేలకు టోకరా

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ టాక్స్ కట్టాలని మోత్కూర్ మున్సిపల్ ఆఫీస్ నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి ఓ వ్యాపారికి కేటుగాడు రూ.16 వేలకు టోకరా పెట్టాడు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన ఓ వ్యాపారికి సోమవారం మధ్యాహ్నం ఒక కేటుగాడు ఫోన్ చేసి మోత్కూర్ మున్సిపల్ ఆఫీస్ నుంచి (నంబర్ 8867046811) ఫోన్ చేస్తున్నానని, తన పేరు శ్రీనివాస్ రావు అని చెప్పుకుని మీ షాపు ట్రేడ్ లైసెన్స్, లేబర్ లైసెన్స్ టాక్స్ కట్టాలని చెప్పాడు. వ్యాపార బిజీలో ఉన్న ఆ వ్యాపారి మోత్కూర్ మున్సిపల్ ఆఫీస్ అని చెప్పడంతో నమ్మి ఫోన్ పే నంబర్ 7987165235 కి ట్రేడ్ లైసెన్స్ కోసం రూ.9950, లేబర్ లైసెన్స్ కు రూ.6250 కొట్టాడు. ఆ తర్వాత తేరుకుని 8867046811 నంబర్ కు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. డబ్బులు కొట్టిన ఫోన్ పే నంబర్ 7987165235 కి ఫోన్ చేయగా హైదరాబాద్ చాంద్రాయణగుట్ట అని, ఎవరో ఇక్కడ చాయ్ తాగి తెలిసిన వాళ్లు డబ్బులు కొడతారని చెప్పి డబ్బులు రాగానే తీసుకుని వెళ్లిపోయాడని చెప్పాడు. దీంతో ఆ వ్యాపారి సైబర్ క్రైమ్ 1930కి కాల్ చేసిన అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మున్సిపల్ ఆఫీస్ పేరు చెప్పి వ్యాపారికి కేటుగాడు టోకరా వేసిన విషయం తెలియడంతో స్పందించిన మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తమ సిబ్బందికి గాని లేదా నేరుగా కార్యాలయంలో గాని ప్రజలు పన్నులు కట్టి రసీదులు తీసుకోవాలని కోరారు.

## పాలకుర్తి ప్రెస్ క్లబ్ పైన ఆరోపణలు తగదు



**తరంగాలు / పాలకుర్తి**

పాలకుర్తి మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాలకుర్తి ప్రెస్ క్లబ్ సమాజ హితం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గూడూరు లెనిన్, చెరిపెల్లి అశోక్ లు అన్నారు. పాలకుర్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కొంత మంది ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిరాధారమైన ఆరోపణలు చేస్తూ పాలకుర్తి ప్రెస్ క్లబ్ ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వాళ్ళ పద్ధతి మార్చుకోకపోతే, తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. అదే విదంగా వివిధ ప్రభుత్వ యంత్రాంగాల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై వారి పనితీరుపై, పర్యవేక్షణ కోసం వెళ్ళిన సందర్భంలో కొంతమంది యజమాన్యాలు కావాలని తమను బెదిరింపులకు గురిచేసి, డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. పాలకుర్తిలో కొంతమంది వ్యక్తులు, సంస్థలు, వర్తక సంఘాలు పాలకుర్తి ప్రెస్ క్లబ్ పేరుతో నకిలీ జర్నలిస్టులు చలామణి అవుతున్నారని, నిరాధారణమైన ఆరోపణలు చేస్తున్నారని, పాలకుర్తి ప్రెస్ క్లబ్ లో కేంద్ర ప్రభుత్వ ఆమోదిదంతో గుర్తింపు పొందిన పత్రికలలో చానల్లో పనిచేసే వారే ఉన్నారని స్పష్టం చేశారు. పాలకుర్తి ప్రెస్ క్లబ్ పై బురద జల్లే ప్రయత్నాలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు మాసంపల్లి నాగన్న, ఉపాధ్యక్షులు బండిపెల్లి మధు, గజ్జి సంతోష్ కుమార్, గాదెపాక కిరణ్, అబ్బోజ్ యాకస్వామి, కొత్తకొండ శ్రీనివాస్, వన్నాల ధనుంజయ, తాడూరి రమేష్, కోల రాము, కోతి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నర్సరీని పరిశీలించిన ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్

**-వెల్మినేటీ లోకేశ్వర్ రెడ్డి**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు మండల కేంద్రంలోని ఉపాధి హామీ నర్సరీని ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ వెల్మినేటీ లోకేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఉపాధి హామీ సిబ్బందికి, నర్సరీ వనసేవకురాలీకి మొక్కలకు సంబంధించిన పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం వారు ఇంటింటికి మొక్కలను పంపిణీ చేయడానికి సన్నాహాలు చేపట్టాలని ఆదేశించారు. వారి వెంటా ఉపాధి హామీ ఏపీఓ బి రమేష్ గౌడ్, టీఏ జే యాదిరెడ్డి, వనసేవకురాలు మంజుల, మహేశ్వరీ ఉన్నారు. ఉపాధి హామీ నర్సరీని పరిశీలించిన ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్వెల్మినేటీ లోకేశ్వర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు మండల కేంద్రంలోని ఉపాధి హామీ నర్సరీని ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ వెల్మినేటీ లోకేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఉపాధి హామీ సిబ్బందికి, నర్సరీ వనసేవకురాలీకి మొక్కలకు సంబంధించిన పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం వారు ఇంటింటికి మొక్కలను పంపిణీ చేయడానికి సన్నాహాలు చేపట్టాలని ఆదేశించారు. వారి వెంటా ఉపాధి హామీ ఏపీఓ బి రమేష్ గౌడ్, టీఏ జే యాదిరెడ్డి, వనసేవకురాలు మంజుల, మహేశ్వరీ ఉన్నారు.


## మాదకద్రవ్యాలు సైబర్ నేరాలు బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సు




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ మంగళవారం మధ్యాహ్నం నల్లగొండ జిల్లా ఎస్పీ చరత్ చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశానుసారంగా మిర్యాలగూడ పట్టణంలోని బకల్వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో పోలీస్ కళా బృందం చేత మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, చైల్డ్ మ్యారేజెస్ నిర్మూలన గురించి మరియు షి టీం & డయల్-100 యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మిర్యాలగూడ టూ టౌన్ ఎస్.ఐ., నల్లగొండ జిల్లా పోలీస్ కళాబృందం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని &ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

# తుర్కపల్లి మండలంలో పర్యటించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య







**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పర్యటించారు. తుర్కపల్లి మండలం బద్దు తండ గ్రామంలో వాటర్ ప్లాంట్ ని ప్రారంభించారు. అనంతరం సిత్లా పండుగ సందర్భంగా బంజారాలతో కలసి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ఆతర్వాత తిరుమలపురం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. నాటిన మొక్కలన్నిటిని ప్రతి ఒక్కరూ సంరక్షించాలని కోరారు. అనంతరం గంధమల్ల గ్రామంలో గంధమల్ల నుండి భువనగిరి వరకు బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించి ప్రారంభించారు. ఆ తర్వాత కొద్దిదూరం వరకు బస్సులో ప్రయాణించారు. అంతకుముందు వాటర్ ప్లాంట్ ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన నీటిని తాగాలని ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలి

**-జిల్లా కలెక్టర్ కి విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ వినతి పత్రం అందజేత.**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కి ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల సంక్షేమ వసతి గృహంలో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టను



భర్తీ చేయాలన్నారు అదేవిధంగా విద్యార్థుల పట్ల పర్యవేక్షణ లోపంగా వ్యవహరిస్తున్న ఎస్ ఓ ను సస్పెండ్ చేయాలన్నారు. హాస్టల్లో మౌలిక సమస్యలను పరిష్కారంచేయాలన్నారు హాస్టల్లో విద్యార్థులకు వాటర్ సరిగ్గా లేక కరెంటు సౌకర్యం సరిగ్గా లేక బాత్రూంలో డోర్లు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు,అనారోగ్య పరిస్థితి ఎదురవుతే చెప్పడానికి బాధ్యులు వార్డెన్ లేక ఇబ్బందులు పడతా ఉంటే ఉన్న బాధ్యులు ఎస్ఓ పర్యవేక్షణ చేసి విద్యార్థుల బాగోదులు తెలుసుకోవాల్సిన వారు హాస్టల్ కి రాకుండా సమస్యలు తెలుసుకోకుండా తీవ్రమైన నిర్లక్ష్యంతో వ్యవహరించడం జరుగుతుంది. ఈది సరైన పద్ధతి కాదు వారి పైన వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు ఈసమస్యలన్నీ ఎస్ఎఫ్ఐ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకపోగా కలెక్టర్ స్పందించి ఈ సమస్యలను త్వరలో పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బుగ్గ ఉదయ్ కిరణ్ మండల నాయకులు వేములకొండ వంశీ నరేందర్ ఫర్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిల్లు పెట్టాలి

**-బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలి జిల్లా నాయకుడు కుమ్మరికుంట్ల గణేష్ మాదిగ**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మంగళవారం రోజు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశాల మేరకు ఆత్మకూరు(ఎం)మండల విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కుమ్మరి కుంట్ల గణేష్ మాదిగ మాట్లాడుతూ మాదిగల ఓట్లపై ఉన్న శ్రద్ధ ప్రధాని మోడీకి ఎస్సీ వర్గీకరణపై లేదని అందుకోసం మాదిగల చిరకాల కోరికైనా ఎస్సీ వర్గీకరణ చేయకుండా మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయాలని బిజెపి అధికారంలోకి వస్తే ఏబిసిడి వర్గీకరణ చేస్తా అని మాయ మాటలు చెప్పిన మోడీ ఇప్పటికీ మూడోసారి ప్రధానమంత్రి అయిన ఏబిసిడి వర్గీకరణ చేయలేదు. ఎలక్షన్లలో మాయమాటలు చెప్పి మాదిగలను మోసం చేస్తున్న మోడీని బిజెపి ప్రభుత్వాన్ని నిలతీయాలి. ఈ పార్లమెంట్ సమావేశాలలో ఏబిసిడి వర్గీకరణ బిల్లు చట్టబద్ధత కల్పించాలని కోరుతున్నాము. 19వ తారీఖున యాదగిరిగుట్టలో జరిగే రాష్ట్ర సదస్సును ఆత్మకూరు(ఎం) మండలం నుండి ప్రతి గ్రామం నుండి మాదిగలు పెద్ద ఎత్తున తరలి వెళ్లి ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కుమ్మరి కుంట్ల గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) మండలం ఇంచార్జ్ మేడి శ్రీనివాస్ మాదిగ పంది రవీందర్ నవీన్ వస్తువుల ఎల్లయ్య మండల నాయకుడు మేడి చంద్రయ్య మేడి బాలకృష్ణయ్య మేడి నర్సింగరావు కొమ్ము ముత్తయ్య ఐలయ్య ఎడ్ల సాయి బాబా తదిరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరు చెట్లను నాటాలి నాటిన చెట్టును సంరక్షించాలి

**-ఎమ్మెల్యే కుంభంతో కలిసి చెట్లను నాటిన ప్రైవేట్ కళాశాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సూర్య నారాయణ రెడ్డి**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా,వనమహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టడం జరిగింది. అందులో భాగంగా భువనగిరి,పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వనమహోత్సవకార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకు పుష్ప గుచ్ఛం అందజేసి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర డిగ్రీ మరియు పీజీ, కళాశాలల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొజ్జ సూర్య నారాయణ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే కలిసి,చెట్లను నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెట్లను,నాటాలని నాటిన ప్రతి చెట్టును కాపాడాలని అన్నారు. చెట్లు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు చెట్ల వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు వివరించారు. అదే విధంగా విద్యార్థులు,తమ పాఠశాలలో కళాశాలలో,తమ ఇంటి పరిసరాలలో,చెట్లను నాటి వాటికి,ప్రతి రోజు,నీళ్లు పోసి రక్షించాలని సూచించారు. అలాగే,రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ,చెట్లను,నాటి పెంచడం,వలన అవి మనకు స్వచ్ఛమైన గాలితో పాటు వివిధ రకాలుగా ఉపయో గపడుతాయని అన్నారు. చెట్లను పెంచడం వలన ఆక్సిజన్ను అందిస్తాయని గాలి నాణ్యతను మెరుగు పరుస్తాయని వాతావరణ మెరుగుదల నీటిని సంరక్షించడం నేలను సంరక్షించడం మరియు వన్యప్రాణులకు చెట్ల వల్ల మద్దతు లభిస్తుందని విద్యార్థులకు సూచించారు. అందుకే ప్రతి విద్యార్థి సామాన్య ప్రజలు విధిగా ఒక మొక్కను నాటి వాటిని రక్షించాలని వృక్షో రక్షతి రక్షిత, వృక్షాలను మనం కాపాడుతే అవి మనల్ని కాపాడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పగిడాల జలంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం





**-బిజెపి మండల శాఖ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో**

తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మంగళవారం బిజెపి జిల్లా,కిసాన్ మోర్చా జిల్లా శాఖ పిలుపుమేరకు రైతు రుణమాఫీ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల పైన వలిగొండ మండల శాఖ,కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్, పార్లమెంట్ కన్వీనర్ బందారపులింగస్వామి, అసెంబ్లీ కన్వీనర్ రాచకొండ కృష్ణ, సీనియర్ నాయకులు దంతూరి సత్తయ్య, కిసాన్ మోర్చాజిల్లా కార్యదర్శి కందుల తానేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్,బొడిగె ఆనంద్,మండల ప్రధాన కార్యదర్శి లోడె లింగస్వామి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మైసొల్లమచ్చగిరి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచందర్,ఓబీసీ మోర్చామండలాధ్యక్షుడు ఎలిమినేటి వెంకటేశం, యువమోర్చా మండల అధ్యక్షుడు మందడి రంజిత్ రెడ్డి,కట్ట దానయ్య,రాధారపు మల్లేశం,పోల్ నాగయ్య,పాటి వెంక రెడ్డి,పిట్టల రాజు, అప్పిశెట్టి సంతోష్, పాతకోట నరేష్, బైరుమల్లేశం అమనగంటిశివకుమార్ దయ్యాల వెంకటేశం, రేగు శ్రీధర్,కీర్తి వెంకటేశం,భాగ్యమ్మ, బుంగమూట్లమహేష్, రేవూరు అమరేందర్, మంద నరసింహా, ఎదురుగట్ల వెంకటేశం, పాండు,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనారటి చైర్మన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం గ్రేస్ పాస్టర్

**-ఫెలోషిప్,వైస్ ప్రెసిడెంట్ ఆడమ్(అప్పారావు)**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ చైర్మన్ డాక్టర్: దీపక్ జాన్ ని ,ఖమ్మం గ్రేస్ పాస్టర్స్ ఫెలోషిప్, వైస్ ప్రెసిడెంట్ రేవ: ఆడమ్ హైదరాబాదులో చైర్మన్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం కొద్ది నిమిషాలు క్రైస్తవుల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ దీపక్ జాన్ మాట్లాడుతూ... క్రైస్తవులకు అన్ని రకాలుగా అండగా ఉంటానని, ఆ పదవీకాలం కొద్ది సంవత్సరాలు అయినప్పటికీ నేను ఈ పదవిలో ఉన్నంతవరకు తప్పకుండా క్రైస్తవులకు న్యాయం జరిగేలా చూస్తానని, తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్ టి జి పి ఏస్ సి గ్రూప్ 1 (మెయిన్స్ )కోసం ఉచితంగా కోచింగ్ అందిస్తుందని, కాబట్టి టి జి పి ఏస్ సి గ్రూప్ 1 ప్రిలిమ్స్ క్లియర్ చేసిన క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయన్నారు. ఈ దరఖాస్తులకు చివరి తేదీ జులై 19-2024 వరకు ఉంటుందన్నారు. క్రైస్తవ అభ్యర్థులకు ఈ ఉచిత కోచింగ్ 22 జులై 2024 తెలంగాణ మైనార్టీస్ స్టడీ సర్కిల్ హైదరాబాదులో ప్రారంభమవుతుందన్నారు. ఈ కోచింగ్ చేయడానికి ఆసక్తి కలిగిన వారు రిజిస్టర్ చేసుకోవడానికి 1 పాస్



ఫోటో , ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్లు & గ్రూప్ వన్ ప్రిలిమ్స్ హాల్ టికెట్ ను తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్ హైదరాబాదు గు తీసుకురావాలన్నారు. ఈ ప్రయోజనాలే కాకుండా ఇంకా అనేకమైన ప్రయోజనాలు ఉన్నాయన్నారు. క్రిస్టియన్ మైనారిటీల కోసం ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్షిప్ పెట్టారన్నారు. క్రిస్టియన్ కమ్యూనిటీకి చెందిన విద్యార్థినీ విద్యార్థులు విదేశీ విద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్: పీహెచ్ డీ కోర్సుల్లో ఉన్నత విద్యను పొందటానికి 2024 సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ సంక్షేమం ద్వారా ఈ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఎంపికైన క్రిస్టియన్ మైనార్టీ విద్యార్థులు ఈ పథకం ద్వారా 20 లక్షల రూపాయలకు స్కాలర్షిప్ కు అర్హులన్నారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు అమెరికా,యుకె,కెనడా, ఆస్ట్రేలియా,సింగపూర్, జర్మనీ, న్యూజిలాండ్,జపాన్, ఫ్రెంచ్, దక్షిణ కొరియాలో ఇట్టి కోర్సులు పొందవచ్చు అన్నారు. చివరి తేదీ ఆగస్టు 7 2024 తారీకు అన్నారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే 04023391067 నెంబర్ కి కాల్ చేయొచ్చు అన్నారు. పాస్టర్స్ కి చర్చిల నిర్మాణ విషయంలో కూడా క్రిస్టియన్ మైనారిటీ ఎంతో సహాయపడుతుందన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ ఆదాం మాట్లాడుతూ.. గత పది పదిహేను సంవత్సరాల నుండి క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ లో ఇన్ని అవకాశాలు ఉన్నట్టుగా ఏ ప్రభుత్వం కూడా క్రైస్తవులకు తెలియజేయలేదని, డాక్టర్ దీపక్ జాన్ చైర్మన్ అయిన తర్వాత ప్రతి జిల్లాలో మీటింగ్స్ ఏర్పాటు చేసి సేవకులను పిలిపించి ఇట్టి విషయాలన్నిటిని బయటికి తీసుకొచ్చారని, ఖమ్మంలో కూడా పాస్టర్స్ కాన్ఫరెన్స్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి డాక్టర్ దీపక్ జాన్ అన్ని విషయాలు పంచుకున్నారని, ఇదే విషయం వారి చాంబర్లో అడిగి వెంటనే,మీరు పాస్టర్స్ కి మేలుకరంగా ఉండాలని అడిగినప్పుడు తప్పకుండా చేస్తానని అన్నారు ఇంకా ఖమ్మంలో ఎన్ని ఫెలోషిప్ లు ఉన్నాయో అఫెలోషిపులన్నీ లెటర్ హెడ్స్ తప్పకుండా మైనారిటీ ఆఫీసుకు పంపించాలని అన్నారు.

# రాష్ట్ర సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం తరపున సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

**-ఆర్.ఎం.పి పిఎంపీలకు గుర్తింపు కార్డులు ఇస్తామని సీఎం ప్రకటించినందుకు వారికి ధన్యవాదాలు**



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న ఆర్ఎంపీ,పీఎంపీలను గ్రామీణ వైద్యులుగా గుర్తించి,వారికి గుర్తింపు ఐడీ కార్డులు ఇవ్వాలని సుశృత గ్రామీణ వైద్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు నేతి రాజేశ్వరరావు వారి బృందంతో కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఇటీవల వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 1273 జీవో ప్రకారం ఆర్ఎంపి పిఎంపీలకు వెయ్యి గంటల ట్రైనింగ్ పూర్తి చేసిన సందర్భంగా వారందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాలలో అత్యవసర సమయాల్లో ఇప్పటికీ ఆర్ఎంపీ,పీఎంపీలే ప్రాథమిక చికిత్స అందిస్తున్నామని తెలిపారు. అనేక ఆరోగ్య సమస్యలకు ప్రాథమికంగా ఆర్ఎంపీ, పీఎంపీల సేవలు పనికొస్తాయని అన్నారు. క్యాబినెట్ సమావేశంలో రాష్ట్రంలో ఉన్న 60 వేల మంది ఆర్ఎంపి.పీఎంపీలకు గుర్తింపు ఇస్తామని చెప్పడం చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంతో రుణపడి ఉన్నామని వారికి రాష్ట్ర సుశృత గ్రామీణ వైద్య సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పి హనుమంతరావు జిల్లా అధ్యక్షుడు అంబడి చెన్నకేశవ జిల్లా ప్రధాన కార్యదర్శి కందిగట్ల లక్ష్మయ్య గౌడ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రొయ్యల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాలలో విద్యార్థుల కు సీట్లు పెంచి మిగిలిన సీట్లను వెంటనే భర్తీ చెయ్యాలి.

**-విద్యార్థుల భవిష్యత్ కు అనుగుణంగా సీట్టులు భర్తీ చెయ్యాలి**

**-టీ ఎస్ ఎస్ ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ళ సత్యం.**



తరంగాలు /ఖమ్మం ప్రతినిధి
తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ళ సత్యం మాట్లాడుతు రాష్ట్రము లో పేద బడుగు బలహీన వర్గాలా విద్యార్థులు గురుకులాల్లో మిగిలిన సీట్స్ కోసం ఆన్లైన్ వెయిటింగ్ అంటూ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ సీట్ రాక పొగ వారికి వేరే చోట జాయిన్ అవకుండా క్లాసులు నష్టపోతున్నారు కాబ్బటి అధికారులు గురుకులాల సెక్రటరీ లు స్పందించి వెయిటింగ్ లో ఉన్న సీట్ లను వెంటనే రిలీజ్ చేసి పేద విద్యార్థుల కు సీట్స్ కల్పించి వారి భవిష్యత్తు కు మార్గం చూపెట్టాలని సత్యం తెలిపారు. గురుకులాల్లో సీట్స్ పెంచే దిశగా ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోని బడుగు బలహీన వర్గాలా విద్యార్థుల ను ప్రభుత్వం ఆదుకోవాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు గొట్టే ముక్కల శ్రీనివాస్, వెంకట్, అర్జున్, రాము తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం కావాలి

**-ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇన్చార్జి నమిండ్ల క్లైమెంట్**



తరంగాలు ప్రతినిధి/వరంగల్:
మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ వరంగల్జిల్లా ఇన్చార్జి నమిండ్ల క్లైమెంట్ అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దళితరత్న కేదాసి మోహన్ మాదిగ ఆదేశానుసారం కాశీబుగ్గ ప్రవేట్ హాలో వరంగల్ జిల్లా ఇంచార్జి నమిండ్ల క్లైమెంట్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట వద్ద లక్కీ ఫంక్షన్ హాల్ లో ఈనెల 19నిర్వహించే రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకుల సదస్సును విజయవంతం చేయాలని ,ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఎస్సీ వర్గీకరణ చేయాలని ,వర్గీకరణ చేయకుండా మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయడం కోసం జరిగే రాష్ట్ర మహా సదస్సును వరంగల్ జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, గ్రామకమిటీ బాధ్యులు మరియు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కొమ్ముల బిక్షపతి, జిల్లా ఉపాధ్యాక్షులు చింతా జోసోబ్, తూర్పు నియోజక వర్గ ఇన్చార్జి వక్కల కుమార్ తదతరులు పాల్గొన్నారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 320వ రోజు అన్నదానం



తరంగాలు ప్రతినిధి/వరంగల్:
యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన తంగెళ్ళ సంజీవ - సునీత దంపతుల కుమారుడు తంగెళ్ళ వంశీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా తంగెళ్ళ సంజీవ - సునీత సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 320వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి,ఉప్పరపల్లి రాజ్ కుమార్,మునిగాల రాంప్రసాద్ , సృజన,జ్యోతి,భావన,బిటుకూరి యాకయ్య,పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ),ఊరటి రవికుమార్,యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము,సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు .

# పోలీసులపై దాడి చేసిన వ్యక్తులు రిమాండ్ కు తరలింపు



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
పోలీసులు తమ విధి నిర్వహణలో భాగంగా సోమవారం రాత్రి విధులలో కానిస్టేబుల్ నిరంజన్ శ్రీనివాస్ తో కలిసి అరూరు గ్రామానికి వెళ్లారు అక్కడ మధ్య రాత్రి 12 గంటలకు కొప్పుల మత్స్యగిరి, నార్కట్పల్లి నవీన్,కల్లెం వీరస్వామి,సబిల్, వీర్లపల్లి శేఖర్ అను వ్యక్తులు పోలీసులకు తారసపడడంతో ఇక్కడ ఎందుకు ఉన్నారు అని ప్రశ్నించగా వీరు పోలీసులతో దురుసుగా ప్రవర్తించి నిరంజన్ అనే కానిస్టేబుల్ పై దాడి చేసి కాళ్లతో తన్నారు వెంటనే విధి నిర్వహణలో ఉన్న పోలీసులు వలిగొండ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించడంతో సెక్షన్ ఇంచార్జ్ పురుషోత్తం సిబ్బందితో కలిసి వెంటనే ఐదుగురు నిందితులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన అదేవిధంగా దాడి చేసిన వీరిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి మోకుదెబ్బ రమేష్ గౌడ్ పరామర్శ



తరంగాలు ప్రతినిధి/నర్సంపేట:

ఖానాపురం మండలం అశోక్నగరం గ్రామంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెపు వెంకట్ నారాయణ గౌడ్ మాతృమూర్తి కమలమ్మ మంగళవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కమలమ్మ భౌతిక దేహానికి దేహనికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.పరామర్శించిన వారిలో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్,జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే మల్లేశం గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్,డివిజన్ కార్యదర్శి కొండి రాము గౌడ్,అశోక నగరం గౌడ సంఘం అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్, కార్యవర్గ సభ్యులు బుర్ర నారాయణ గౌడ్, బుర్ర వెంకన్న గౌడ్, గుండ్ల లక్ష్మయ్య గౌడ్, బుర్ర మల్లయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల వార్డెన్ ను వెంటనే సస్పెండ్ చేయాలి





-గిరిజన ఆశ్రమ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
-కరెంటు వైరుతో బిక్కుబిక్కుమంటూన్న విద్యార్థులు
-ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్





తరంగాలు ప్రతినిధి/పర్వతగిరి:

పర్వతగిరి మండలంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను భారత విద్యార్థి ఫెడరేషన్ - ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో విద్యార్థులకు సరిపడా బాత్రూంలు ఉన్నప్పటికీ వాటికి తలుపులు లేవని, విద్యార్థులకు కేవలం నాలుగు నల్లాలు మాత్రమే ఉండటం చాలా బాధాకరం అని అన్నారు. విద్యార్థులకు పుస్తకాలు కూడా ఇప్పటివరకూ ఇవ్వలేదని, అదేవిధంగా విద్యార్థులు ఒకే రూములో పడుకుంటూ అందులోనే చదువుకుంటూ ఉన్నప్పటికీ వర్షం వస్తే పై నుండి వర్షపు నీరు వచ్చి గోడలు మొత్తం తడుస్తున్నప్పటికీ ఆ గోడలకు కరెంటు వైర్లు కనీసం ప్లాస్టర్లు వేయకుండా రక్షణ లేకుండా యధావిధిగా ఇష్టం వచ్చినట్లు విడిచి పెట్టడం వలన వైర్లు గోడకు తాకి ఆ వర్షపు నీరు వచ్చినప్పుడు విద్యార్థులకు కరెంట్ షాక్ కు గురయ్యే అవకాశాలు ఉన్నాయని,ఈ విషయాన్ని విద్యార్థులు ప్రిన్సిపాల్ , వార్డెన్ దృష్టికి తీసుకెళ్లినా కూడా దానిని నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను పట్టించుకోకపోవడం భదా అన్నారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అదే విధంగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా చెత్తాచెదారంతో ఉండటం వలన దోమలు ఎక్కువగా ఉన్నాయని ప్రస్తుతం వాన కాలంలో విద్యార్థులు అనారోగ్యాలకు గురయ్యేకాశాలు ఉన్నాయన్నారు. పెచ్చులు ఊడిపోతున్న స్లాబ్, కిటికీలు లేకుండా ఉండడంతో గిరిజన ఆశ్రమ పాఠశాల సమస్యలకు నిలయంగా వుందని , విద్యార్థుల గోడును పట్టించుకోని వార్డెన్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎద్దు రాహుల్, ఎస్ఎఫ్ఐ నాయకులు సతీష్, అఖిల్, నిఖిల్ ,శివ, కిరణ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ గురుకులంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీటు కేటాయించాలి

-యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ట్రైబల్ వెల్ఫేర్ రీజినల్ కోఆర్డినేటర్ ఆఫీసర్ వెంకన్న కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకులంలో ఐదు నుంచి తొమ్మిదవ తరగతి వరకు వేలాది మంది విద్యార్థులు పరీక్షలు రాసి రిజల్ట్ వచ్చిన తర్వాత కూడా వారికి పూర్తిస్థాయిలో సీట్లు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రతిరోజు ఆర్ సి ఓ ఆఫీస్ చుట్టూ పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎన్నిసార్లు తిరిగిన ఫలితం లేకపోవడం బాధాకరమని వాపోయారు ఆర్ సి ఓ లకు ఎలాంటి అధికారులు ఇవ్వకుండా కుర్చీకే పరిమితం చేయడం ఏమిటని ప్రశ్నించారు పరీక్షలు రాసి వేచి చూస్తున్న విద్యార్థుల లిస్టును వెంటనే ఆర్ సి ఓలకు పంపించాలని డిమాండ్ చేశారు అలాగే సీటు కోసం దరఖాస్తు చేస్తున్న విద్యార్థులకు అన్ని గురుకులాల్లో సీట్ల సంఖ్యను పెంచి వారికి సీట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులందరికీ చదువు అందే విధంగా కృషిచేసి వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అందరికీ సీట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామని తెలిపారు వినతి పత్రం అందించిన వారిలో టౌన్ సెక్రటరీ బాలగోని రాకేష్ జిల్లా నాయకులు రాజేష్ మహేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# నివాళులర్పించిన చల్లా ధర్మారెడ్డి



తరంగాలు /సంగెం

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,వరంగల్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు తండ్రి నిమ్మగడ్డ సుబ్బారావు మంగళ వారం సాయంత్రం గుంటూరు పల్లి గ్రామంలో మృతి చెందడం జరిగింది. విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సుబ్బారావు పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. నిమ్మగడ్డ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో నియోజకవర్గంలోని పలు మండలాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# భూతగాదాతోనే మాజీ సర్పంచ్ హత్య

-ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- మూడు ప్రత్యేక బృందాలు ఏ1 నిందితుడు మురళీ కోసం గాలింపు
- వివరాలు వెల్లడించిన వరంగల్ వేస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్



తరంగాలు ప్రతినిధి/రాయపర్తి

వరంగల్ జిల్లాలో సంచలనం సృష్టించిన మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్ హత్య కేసును పోలీసులు ఎట్టకేలకు చేదించారు. రాయపర్తి మండలం బురహాన్ పల్లి లో ఈనెల 7న సూదుల దేవేందర్ అనే మాజీ సర్పంచ్ హత్యకు గురయ్యాడు. భూతగాదాలు, వ్యక్తిగత కక్షల కారణంగా ఈ హత్య జరిగిందని వర్ధన్నపేట పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ వెల్లడించారు. మృతుడి కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. బురాన్ పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్ కు అదే గ్రామానికి చెందిన నిందితుడు పల్లె మల్లేశంకు గత మూడు సంవత్సరాల నుండి మూడు ఎకరాల భూమి విషయంలో గొడవలు జరుగుతున్నాయని, అప్పటినుండి మల్లేశం,దేవేందర్ల మధ్య భూతగాదాలు మొదలయ్యాయి. అప్పటినుండి దేవేందర్ మల్లేశంల మధ్య పలుమార్లు ఈ భూ విషయంలో గొడవలు జరగగా 2022వ సంవత్సరంలో మల్లేశం పై హత్యా ప్రయత్నం జరిగింది. దీంతో దేవేందర్ మరియు అతనితో పాటు కొంతమందిపై రాయపర్తి పిఎస్ నందు హత్యాయత్నం కేసు నమోదు అయి కోర్టులో కేసు నడుస్తుందని తెలిపారు. అయితే ఇటీవల మల్లేశంకు పొలం దగ్గర కరెంట్ షాక్ తగలగా అది దేవేందర్ నన్ను చంపించడానికి ప్రయత్నం చేసి ఉంటాడని మల్లేశం అనుమానించి, దేవేందర్ నన్ను ఎలాగైనా చంపుతాడనే భయంతో మల్లేశం తన కొడుకు మురళితో చెప్పి ఇద్దరు కలిసి ఎలాగైనా దేవేందర్ ను చంపాలని నిర్ణయించుకొని పథకం ప్రకారం మల్లేష్ కొడుకు మురళికి తెలిసిన కొంతమంది వ్యక్తులతో కలిసి ఈనెల ఏడవ తేదీన దేవేందర్ ఇంట్లో ఒంటరిగా ఉన్నది గమనించి ఇంటిలోకి వెళ్లి హ్యామ్మర్ తో దేవేందర్ తలపై కొట్టి హత్య చేశారు. ఈ హత్యలో పల్లె మల్లేశం అతడి కుమారుడు మురళి కీలకంగా వ్యవహరించారని.. పక్క పథకం ప్రకారమే ఈ హత్య చేసినట్లు తమ విచారణలో తేలిందని డిసిపి వివరించారు. మొత్తం దేవేందర్ హత్య కేసులో నలుగురు నిందితులను గుర్తించామని ప్రధాన నిందితుడు మురళి పరారీలో ఉండగా అతని కోసం మూడు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని ఆయన తెలిపారు. మల్లేశం, రాయుడు, గోవిందు అనే ముగ్గురు నిందితుల్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వరంగల్ వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ మీడియాకు వెల్లడించారు. మాజీ సర్పంచ్ దేవేందర్ హత్య బాధాకరమని విచారం వ్యక్తం చేసిన డిసిపి నిందితులకు చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చూస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య, సిఐ సూర్య ప్రకాష్, ఎస్సై ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



మహబూబాబాద్ తరంగాలు

మహబూబాబాద్ జిల్లా పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు.మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయంలో వన మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ మున్సిపల్ కార్యాలయం లో చైర్మన్ సింధూరరవితో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి 100% లక్ష్యాలను సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘువీరారెడ్డి, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# మా చెరువు మాకే దక్కాలి







**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు చొరవ తీసుకోవాలంటూ నక్కలపల్లి గ్రామస్తుల వేడుకోలు**

తరంగాలు ప్రతినిధి/ఖిలావరంగల్ :
మా చెరువు మాకే దక్కాలని 43వ డివిజన్ నక్కలపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు మీడియాను ఆశ్రయించారు.మంగళవారం నక్కలపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు,యుగంధర్, సాంబయ్య పలువురు గ్రామస్తులు మీడియా తో మాట్లాడుతూ మా ఊరు నక్కలపల్లి 43వ డివిజన్ ఖిలావరంగల్ మండలం, జిల్లా వరంగల్ వాసులము మా ఊరిలో పెద్దయ్యకుంట అనే చెరువు సుమారు 100 సంవత్సరాలు పైబడి చరిత్ర కలిగి ఉన్నటువంటి చెరువు సర్వే నెం. 4, విస్తీర్ణం ఎ. 28-32 గుంటల భూమి వాటాదారులము 76 మందిమి ఉన్నాము. అయితే 20 మంది పేరుమీద మాత్రమే ఆభూమి పట్టా కలిగి ఉందని , అట్టి భూమిని మన్నె బాబురావు, తండ్రి లక్ష్మయ్య 2013లో 16 మంది పెద్దమనుషులు సృష్టించి బాబురావు గ్రామ ప్రజలను పిలిచి మన పెద్దయ్యకుంట చెరువు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోకి వెళ్తుందని అలా అయితే మనకు ఏమి రాదు అని పథకం ప్రకారం పట్టాదారులను నమ్మించి దానిని విక్రయించారు.అట్టి భూమిపై కొన్ని ఉమ్మడి కుటుంబాలము 2014లో కోర్టులో కేసు వేయడం జరిగింది. కేసు నెం. 50/2014, కేసునడుస్తు ఉండగా మేమందరము ఒకరి పేరుమీద (ఉసిల్ల నర్సింగరావు) కేసు నడిపిస్తున్నాము. అతన్ని మన్నె బాబురావు అనే అతను 2018 సంవత్సరములో ఎకరం భూమి 30 లక్షల రూపాయలకు కొనుగోలు చేసి, కేసు నిర్వీర్యం చేశాడు.దీంతో మా కుటుంబాలమందరము మూకుమ్మడిగా గతంలో ఉన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ వద్దకు వెళ్ళి అయ్యా! మా ఊరి చెరువు కట్ట చెరువును పూడ్చివేస్తున్నారు మా ఊరి పెద్దమనుషులు అని చెప్పి ఆరోజు అందులో ఏ పని జరుగకుండా ఎమ్మెల్యే సహకారంతో అక్కడికి వచ్చిన వహనాలను వెనక్కి పంపించడం జరిగింది. దాంతో మా గ్రామ ప్రజలకు కాస్త న్యాయం జరిగింది. ఆనాటి నుండి మన్నె బాబురావు అగ్రవర్ణాలకు భూమి అమ్ముకుంటు డబ్బులు తీసుకువచ్చి 16 మంది పెద్దమనుషులు ఇష్టానుసారంగా మా ఊరి ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎవరు వాటాటదారులు వెళ్ళి మా భూమి మాకు కావాలి అని అడిగితే నానా భూతులు తిడుతూ ఎమ్మెల్యే నాగరాజు,కొండా మురళీ నాకు చాల దగ్గర అని మళ్ళీ భూమి కావాలని వస్తె చంపుతా బిడ్డా అని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వారు అంటున్నారు.మన్నె కరుణాకర్, మన్నె సాంబశివారవును నానా భూతులు తిట్టి కొట్టడానికి వెనకాడటం లేదని, మా ఊరి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కావున వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పేరు చెబుతూ మా దళిత ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తున్న వారిపై తక్షణమే ఎమ్మెల్యే స్పందించి మా చెరువు మాకే దక్కేలా ,మా దళిత ప్రజలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కోరుతున్నారు.

## ఒకేసారి నిందితునికి లక్ష రూపాయల జరిమాన

**-జరిమాన కట్టని యెడల అదనంగా మరో ఆరు నెలల జైలు శిక్ష విధించిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్**



మహబూబాబాద్ తరంగాలు:
జిల్లా చరిత్రలో అనతి కాలంలోనే జిల్లాలో సంచలన తీర్పులు వస్తుండడంతో ప్రజల్లో హర్షతిరేకం,మరో పక్క గాంజ,దొంగతనాలు,గ్యాంగ్ రేపు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు తప్పు చేయాలంటే కోర్టు తీర్పు అంటే ప్రజల్లో వణుకు,ఒక పక్క తప్పు చేయాలంటే జనాలు కూడా భయపడుతున్నట్లు సమాచారం, మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఒక వ్యక్తి అనుమానంగా కనిపించడంతో అతనిని విచారించగా తన వద్ద సుమారు పదహారు కేజీల రెండువందల తొంబై గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసముద్రం పోలీసులు (ఎఫ్.ఐ.ఆర్నెంబర్:200/2023)ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి తహశీల్దార్ ముందు హాజరు పర్చిన అనంతరం కోర్టులో దావా దాఖలు చేయగా మహబూబాబాద్ జిల్లా కోర్టు విచారణ అనంతరం మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి,ఒరిస్సా రాష్ట్రం గాజుం జిల్లా షెరగడ గ్రామానికి చెందిన రంజిత కుమార్ ప్రధన్ అనే నిందితునికి పది సంవత్సరాలు జైలు శిక్ష,లక్ష రూపాయల జరిమాన,జరిమాన కట్టని యెడల అదనంగా మరో ఆరు నెలల జైలు శిక్ష విధించిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్ శిక్ష విధించినట్లు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలుక మారి వెంకటేశ్వర్లు,కోర్టు సంబంధిత అధికారులు తెలిపారు.

## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన బడంగ్ పేట్ మేయర్



మహేశ్వరం నియోజకవర్గం తరంగాలు:
మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ భవనం నుండి రాజీవ్ గృహ కల్ప వరకు మారుతి నగర్ కాలనిలో జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుర్ణగంటి అర్జున్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, ఏఈ వినీల్ గౌడ్, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## అమ్మ మాట - అంగన్వాడీ బాట



మోత్కూరు తరంగాలు:
మోత్కూరు మండలంలోని పొడిచేడు, పనక బండ, పాలడుగు గ్రామాలలో అంగన్ వాడి కేంద్రాలలో తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ వారి సూచనల మేరకు అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్ వైజర్ మంగమ్మ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహారం , ప్రోటీన్స్, ఆకు కూరలు తీసుకోవాలని సూచించారు. సెంటర్ ల పరిధిలోని తల్లులకు తమ యొక్క చిన్నారులను అంగన్వాడీ లో నమోదు చేయండి - వారి భవిష్యత్తుకి పునాది వేయండి అని ర్యాలీ చేపట్టి విన్నవించనైనది. అదేవిధంగా అక్షర అభ్యాసం, కొత్త గర్భిణీ స్త్రీలు పేర్లు నమోదు చేయించారు. ఈ కార్యక్రమాలలో పల్లె డా. దివ్యా , ఎ.ఎన్.ఎమ్.రజిత,అంగన్వాడీ టీచర్ కళమ్మ , లలిత,పోన్నెబోయిన రేణుక,టీచర్ బద్ధం విజయలక్ష్మి, అంగన్వాడీ ఆయాలు కొంపెల్లి నాగమ్మ, మల్లమ్మ, పద్మ,మహిళలు నర్రె స్వప్న,బత్తిని సంధ్య,సింధు,స్వప్న,రేణుక, గర్భిణిలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాల కోసం సహజ వనరులను సంరక్షించాలి





**-డాక్టర్ జాల సత్యనారాయణ సహాయ సంచాలకులు**

ఎల్బీనగర్తరంగాలు:
కొత్తపేట్ న్యూ మారుతి నగర్ లోని ఓక్ఉడ్ ఇంటర్నేషనల్ స్కూల్లో జలమండలి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జల సంరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జలమండలి సహాయ సంచాలకులు ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి డాక్టర్ జాల సత్యనారాయణ విచ్చేసినారు. ఆయనకు పాఠశాల యాజమాన్యం విద్యార్థులు ఎన్జీఓ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్ తరాల బాగు కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా సహజ వనరులను సంరక్షించుకోవాలి అన్నారు. నీటి యొక్క ప్రాముఖ్యతను లభ్యతను సంరక్షణ పద్ధతులను గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు జల సంరక్షణ పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం జలమండలి రూపొందించిన బ్రోచర్ ప్రదర్శన జరిగింది. తదనంతరం పాఠశాల ప్రాంగణంలో ముఖ్య అతిథుల చేతులమీదుగా మొక్కలు నాటడం జరిగింది. పాఠశాల చైర్మన్ లక్ష్మారెడ్డి అతిథులకు శాలువా కప్పి అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ లక్ష్మారెడ్డి, ప్రిన్సిపల్ ఓ ఎస్ శర్మ,, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ పర్యావరణ మిత్ర, సేవా రత్న, డాక్టర్ టి సురేందర్, కే గోపాల్ రెడ్డి వైస్ చైర్మన్, పుష్కరిణి వైస్ ప్రిన్సిపల్, లైన్స్ క్లబ్ కొత్తపేట ప్రతినిధి డాక్టర్ విజయ రంగ ఫౌండేషన్ కోఆర్డినేటర్స్ టి శివకృష్ణ, ఎన్ జయసూర్య, స్కూల్ ఇన్చార్జ్ ఉపేందర్ రెడ్డి ప్రోగ్రాం డిజైనర్ నాగరాజు, టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాంగ్రెస్ గూటికి రావడం సంతోషకరం

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్**

**-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



శంషాబాద్ తరంగాలు:
బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రావడం సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్, కరుణాకర్ గౌడ్, నసీరుద్దీన్, మెరుగు కుమార్, ఆర్ఎస్ యాదగిరి, సిద్దేశ్వర తదితరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాల్లోలకు సంబంధించి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ తోనే రాజేంద్రనగర్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు.

ప్రారంభోత్సవ ఆహ్వానం

DISHA

జులై 17 బుధవారం
ఉ.గం. 10.30 ని॥లకు

దిశ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

డా॥ ప్రమీల గారి కాంప్లెక్స్, బాబురావు పెట్రోల్ బంక్ ప్రక్కన,
వైరా రోడ్, ఖమ్మం నందు ప్రారంభించబడును.

ప్రారంభకులు : గౌ॥ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు
వ్యవసాయం, సహకార మరియు జౌళి శాఖ మంత్రివర్యులు

అతిథులు : శ్రీ డా॥ జాటోత్ రామచంద్రు నాయక్ గారు,
MLA, డోర్నకల్ & ప్రభుత్వ విప్
: శ్రీమతి పునుకొల్లు నీరజ గారు, MAYOR, ఖమ్మం
: శ్రీమతి డా॥ బి. మాలతి గారు, DM&HO, ఖమ్మం
: శ్రీ కంభంపాటి నారాయణరావు గారు, IMA, అధ్యక్షులు, ఖమ్మం
: శ్రీ డా॥ కె. జగదీష్ గారు, IMA, కార్యదర్శి, ఖమ్మం
: శ్రీ బిజి క్లైమెంట్ గారు, 43వ డివిజన్ కార్పొరేటర్, ఖమ్మం

ఆహ్వానించువారు :
డా॥ జి. క్రాంతి రణదేవ్
MBBS., MD, (Pulmonology)
జనరల్ & ఛాతి వైద్య నిపుణులు
క్రిటికల్ కేర్ & డయాబెటాలజి స్పెషలిస్ట్
R.No. 06262
దిశ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

Cell : 9948341508
9440350426

# బిజినెస్

## మద్యం ప్రియులకు కిక్కిచ్చే న్యూస్.. స్విగ్గీ, జొమాటోలో త్వరలో లిక్కర్ హోమ్ డెలివరీ..!




ప్రస్తుతం అంతా ఆన్‌లైన్ మయమైపోయింది. ఫుడ్ నుంచి గ్రాసరీస్ వరకూ అంతా ఆన్‌లైన్ ద్వారానే ఆర్డర్ చేసుకుంటున్నారు. ఇదే ఆసరాగా చేసుకొని పలు ఆన్‌లైన్ సంస్థలు ఆదాయాన్ని పెంపొందించుకునే మార్గాలను అన్వేశిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థలు స్విగ్గీ జొమాటో కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఈ మేరకు మద్యం ప్రియులకు కిక్కిచ్చే న్యూస్‌ను చెప్పాయి. స్విగ్గీ, జొమాటో, బిగ్ బాస్కెట్ వంటి యాప్స్ త్వరలో బీర్, వైన్, లిక్కర్ వంటి తక్కువ ఆల్కహాల్ డ్రింక్స్ ను హోమ్ డెలివరీ చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి ఈ సంస్థలు కొన్నేళ్ల క్రితం కేవలం ఫుడ్ మాత్రమే ఆన్‌లైన్‌లో డెలివరీ చేసేవి. ఆ తర్వాత కిరణా సరకులు, కూరగాయలు వంటికి కూడా సరఫరా చేస్తున్నాయి. ఇక ఇప్పుడు ఓ అడుగు ముందుకేసి ఆల్కహాల్ ను కూడా డోర్ డెలివరీ చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సదరు వర్గాలు తెలిపాయి. ముందుగా ఢిల్లీ, కర్ణాటక, హర్యానా, పంజాబ్, తమిళనాడు, గోవా, కేరళ వంటి రాష్ట్రాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. మద్యం దుకాణాలకు వచ్చి కొనుగోలు చేయలేని వారి కోసం ఇలాంటి సౌకర్యం కల్పించాలని నిర్ణయించుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. 2020 కరోనా సమయంలో లాక్‌డౌన్ విధించిన వేళ మహారాష్ట్ర, జార?ండ్, చత్తీస్‌గఢ్, అస్సాం ప్రాంతాల్లో మద్యం హోమ్ డెలివరీకి అనుమతించారు. అయితే అందుకు కొన్ని షరతులు విధించారు. ఇక ఇప్పటికే మద్యం హోమ్ డెలివరీ అనుమతి ఉన్న ఒడిషా, పశ్చిమబెంగాల్‌లో ఈ విధానం తీసుకురావడం వల్ల మద్యం అమ్మకాలు 20-30 శాతం పెరిగాయని నివేదికలు వెల్లడించాయి.

## బీఎస్ఎన్ఎల్ నుంచి బెస్ట్ ప్లాన్.. రూ.94తో 30 రోజుల చెల్లుబాటు.. బెనిఫిట్స్ ఇవే!

జూలై నుంచి రీఛార్జ్ ధర పెరిగింది. జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా ప్రతి టెలికాం కంపెనీ రీఛార్జ్ ధరలను పెంచింది. రీఛార్జ్ రేట్లను పెంచని ఏకైక ప్రభుత్వ టెలికాం కంపెనీ బీఎస్ఎన్ఎల్. రీఛార్జ్ టారిఫ్‌ను పాత రేటులోనే ఉంచారు. బీఎస్ఎన్ఎల్ అనేక సరసమైన ప్లాన్‌లను కలిగి ఉంది, ఇక్కడ ఒక నెల చెల్లుబాటు యొక్క రీఛార్జ్ సౌకర్యాలు 100 రూపాయల కంటే తక్కువ ధరకు అందుబాటులో ఉన్నాయి. ఆలోచిస్తే, ఇంత తక్కువ ధర, ఖచ్చితంగా అన్ని సేవలు అందుబాటులో లేవా? కానీ అది అస్సలు కాదు. ఇంటర్నెట్ నుండి ఉచిత కాల్, అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. బీఎస్ఎన్ఎల్ 30 రోజుల చెల్లుబాటుతో రూ.94 రీఛార్జ్ ప్లాన్‌ను కలిగి ఉంది. ఈ రీఛార్జ్ ప్లాన్‌లో 3 హై స్పీడ్ ఇంటర్నెట్ అందుబాటులో ఉంటుంది. 200 నిమిషాల లోకల్,




ఎస్టీడీ కాల్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. ఇంత తక్కువ ధరలో చాలా ప్రయోజనాలను అందించే జియో, ఎయిర్‌టెల్ నుంచి ప్రస్తుతం అలాంటి రీఛార్జ్ ప్లాన్ ఏదీ లేదు. వోడాఫోన్ ఐడియా-ఎయిర్‌టెల్ 4జీబీ డేటాను అందించే రూ.95 రీఛార్జ్ ప్లాన్‌ను కలిగి ఉంది. అయితే దీని వాలిడిటీ 14 రోజులు మాత్రమే. అయితే ఇటీవల కూడా చాలా ప్లాన్స్ ప్రకటించింది బీఎస్ఎన్ఎల్.

**1999 రూ ప్లాన్:**

అదే కాకుండా రూ.1999 ప్లాన్ కూడా తీసుకువచ్చింది. ఈ ప్లాన్‌లోఒక సంవత్సరం వ్యాలిడిటీ పొందవచ్చు. ఇది అపరిమిత కాలింగ్, 600జీబీ డేటాను అందిస్తుంది. ఈ రీఛార్జ్ కాకుండా బీఎస్ఎన్ఎల్ ట్యూన్‌తో సహా బహుళ ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉన్నాయి..

## ఆగస్టు 7న టాటా కర్వ్ లాంచింగ్.. ప్రీ-ఆర్డర్స్ ప్రారంభం.. ఇవీ డిటైల్స్

ప్రముఖ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ ( Tata Motors ) తన టాటా కర్వ్ కూపే ఎస్‌యూవీ ఆవిష్కరణకు ముహూర్తం ఖరారు చేసింది. వచ్చేనెల ఏడో తేదీన భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ), ఇంటర్నల్ కంబుస్టన్ ఇంజిన్ (ఐసీఈ) వర్షన్లలో మార్కెట్లోకి రానున్న నేపథ్యంలో టాటా కర్వ్ ( Tata Curvv ) ప్రీ బుకింగ్స్ అనుమతించింది. ఆసక్తి గల కస్టమర్లు రూ.21 వేలు టోకెన్ సొమ్ము చెల్లించి ప్రీ బుకింగ్స్ చేసుకోవచ్చు. అయితే, అధికారికంగా టాటా మోటార్స్ ప్రీ-ఆర్డర్స్ ప్రారంభించలేదు. హ్యుండాయ్ క్రెటా కియా సెల్టోస్ ఫోక్స్‌వ్యాగన్ టైగూన్ ( Volkswagen Taigun ), స్కోడా కుషాక్ ( Skoda Kushaq ) తదితర కార్లకు టాటా మోటార్స్ ఫ్లాగ్ షిప్ కారు టాటా కర్వ్ గట్టి పోటీ ఇవ్వనున్నది.



త్వరలో రానున్న సిట్రోన్ బాసాల్ట్ విజన్ కూపే ఎస్‌యూవీ కంపాక్ట్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లోనే టాటా కర్వ్ అత్యంత స్టైలిష్‌గా ఉంటుంది. 2022 ప్రారంభంలోనే టాటా మోటార్స్ (Tata Motors ).. ఈ టాటా కర్వ్ మోడల్ కారును ఆవిష్కరించింది. ఈవీ సెగ్మెంట్‌తోపాటు ఐసీఈ మోడల్‌లోనూ వస్తున్న తొలి ఎస్‌యూవీ కూపే కారు ఇది. న్యూ టాటా పంచ్.ఈవీ మాదిరిగా పలు ఫీచర్లతో యాక్టివ్.ఈ ప్లాట్‌ఫామ్ రూపుదిద్దుకున్నది టాటా కర్వ్ టాటా న్యూ ఫ్లాగ్ షిప్ ఎలక్ట్రిక్ కారు 55-60 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్‌తోపాటు సింగిల్ చార్జింగ్ చేస్తే సుమారు 450 కి.మీ దూరం ప్రయాణించే సామర్థ్యం కలిగి ఉంటుంది. టాటా కర్వ్ కూపే ఎస్‌యూవీ 12.5 - అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ విత్ యూఐ, డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ కన్సోల్, 360 డిగ్రీ వ్యూ కెమెరా, పనోరమిక్ సన్ రూఫ్, న్యూ ట్విన్ స్పోక్ స్టీరింగ్ వీల్ విత్ ఇల్యూమినేటెడ్ టాటా లోగో, పెడల్ షిఫ్టర్స్ తదితర ఫీచర్లు ఉంటాయి. సేఫ్టీ కోసం బ్లైండ్ స్పాట్ మానిటరింగ్, లేన్ డిపార్చర్ వార్నింగ్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ తదితర ఫీచర్లతో లెవల్ 2 అడాస్ ఫీచర్లు ఉంటాయి.

# స్పోర్ట్స్

## టీ20 జట్టుకి కెప్టెన్‌గా తెరపైకి సూర్యకుమార్


కెప్టెన్ రోహిత్ శర్మ తన టీ20 కెరీర్ కు రిటైర్ మెంట్ ప్రకటించిన నేపథ్యంలో తదుపరి కెప్టెన్ ఎవరనే విషయంలో బీసీసీఐ రెండు రకాల ఆప్షన్స్ తో ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఇంతకుముందు వరకూ హార్థిక్ పాండ్యా పేరు ప్రముఖంగా వినిపించే స్థానంలో ఇప్పుడు తాజాగా డాషింగ్ బ్యాట్స్ మెన్, స్కై మ్యాన్ గా పేరుపొందిన సూర్యకుమార్ యాదవ్ పేరు తెరపైకి వచ్చింది. ఈ విషయంలో బీసీసీఐ ఎలాంటి వ్యూహంతో వెళ్తుందో ఇంకా స్పష్టత లేకున్నా హార్థిక్ తరుచుగా గాయాలు, ఫిట్ నెస్ సమస్యలతో మ్యాచ్ లకు దూరమవుతున్నాడు. ఈ నేపథ్యంలో సూర్య పేరు బయటకు వచ్చింది. పాండ్యాను కెప్టెన్‌గా నియమించడంపై క్రికెట్ బోర్డు, సెలక్షన్ కమిటీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. టీ20 ప్రపంచకప్ లో ఈ ఆల్ రౌండర్ వైస్ కెప్టెన్ గా ఉన్నాడు. పాండ్యా నిస్సందేహంగా, టీమిండియా టాప్ సీమ్-బౌలింగ్ ఆల్-రౌండర్, ఇటీవలి ప్రపంచ కప్ లో పాండ్యా బంతితోనూ, బ్యాట్ తోనూ సత్తా




చాటాడు. అయితే అతని ఎనిమిది సంవత్సరాల అంతర్జాతీయ కెరీర్ లో ఎన్నోసార్లు గాయాల కారణంగా మ్యాచ్ లకు దూరమయ్యాడు. వీటి కారణంగానే టెస్ట్ మ్యాచ్ లకు దూరంగా ఉండాలని పాండ్యా నిర్ణయించుకున్నాడు. జాతీయ జట్టు కెప్టెన్సీని సూర్యకుమార్ యాదవ్ అప్పగించడానికి బీసీసీఐలోని ఓ వర్గం సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. టీ20 ర్యాంకింగ్ లో ఇప్పుడు సూర్య ఇండియా నుంచి నంబర్ వన్ గా కొనసాగుతున్నాడు. 2022 టీ20 ప్రపంచకప్ తరువాత ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలో జరిగిన సిరీస్ లో కెప్టెన్ గా విజయవంతం అయ్యాడు. అతడి కెప్టెన్సీ శైలిని ఆటగాళ్లు కూడా ఇష్టపడుతున్నారని కూడా బోర్డు అభిప్రాయాలను సేకరించింది. భారత జట్టు కొత్త ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కొత్త కెప్టెన్‌ను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తారని సమాచారం. గతంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు నాయకత్వం వహిస్తున్నప్పుడు గంభీర్, సూర్య కలిసి ఆడారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఈ వారం గంభీర్‌ను వారి మొదటి టీమ్ ఎంపిక( శ్రీలంక పర్యటన) సమావేశానికి కలువనుంది. ఈ సమావేశంలోనే వారు కెప్టెన్ విషయంపై చర్చించే అవకాశం ఉంది.

## ఆ నలుగురు టీమ్‌లో ఉండాలని గంభీర్ డిమాండ్!

కోచ్‌గా తన సరికొత్త కెరీర్ అదిరేలా ఆరంభించాలని శ్రీలంక పర్యటనను గౌతమ్ గంభీర్ చాలా సీరియస్‌గా తీసుకుంటున్నాడు. రాహుల్ ద్రవిడ్ స్థానంలో టీమిండియా ప్రధాన కోచ్‌గా గంభీర్ ఎంపికైన విషయం తెలిసిందే. జులై 27వ తేదీ నుంచి మొదలుకానున్న లంక పర్యటనతో గంభీర్ తన యాక్షన్ మొదలుపెట్టనున్నాడు. అయితే శ్రీలంకతో జరిగే టీ20, వన్డే సిరీస్‌లనే లక్ష్యంగా కాకుండా గంభీర్ సుదీర్ఘ ప్రణాళికలు వేస్తున్నాడు. వచ్చే ఏడాది జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌ను దృష్టిలో పెట్టుకుని జట్టు కూర్పు సిద్ధం చేయాలనుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో నయా కోచ్ కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాలనుకుంటున్నాడు. విశ్రాంతి పేరుతో కొన్ని సిరీస్‌లకు ఆటగాళ్లు దూరం అయ్యే పద్ధతిని గంభీర్



తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాడు. పనిభారం దృష్ట్యా స్టార్ క్రికెటర్లకు ప్రత్యేక విశ్రాంతి ఇవ్వాలని అతను భావించట్లేదు. దీంతో టీ20 ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రవీంద్ర జడేజాలను శ్రీలంక వన్డే సిరీస్‌కు ఎంపిక చేయాలని గంభీర్ యోచిస్తున్నాడు. వాళ్లతో పాటు జస్‌ప్రీత్ బుమ్రాను జట్టులో కొనసాగించాలని చూస్తున్నాడు. టీ20 వరల్డ్ కప్ ఫైనల్ అనంతరం దాదాపు ఆరు వారాల సమయం దొరికిందని, ఏ ఆటగాడికైనా ఈ విరామం సరిపోతుందని గంభీర్ భావిస్తున్నాడు. ప్లేయర్లందరూ అన్ని ఫార్మాట్లకు అందుబాటులో ఉండాలని, గాయమైతే కోలుకుని తిరిగి జట్టులో చేరాలని గంభీర్ ఇప్పటికే పేర్కొన్నాడు. జూన్ 29న టీ20 వరల్డ్ కప్ ఫైనల్ జరిగింది. వచ్చే నెల 4వ తేదీన శ్రీలంక వన్డే సిరీస్ ప్రారంభమవుతుంది. మరోవైపు ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ నుంచి భారత జట్టుకు దూరమైన శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్‌ను తిరిగి టీ20, వన్డే జట్టులో చేర్చాలని గంభీర్ భావిస్తున్నట్లు సమాచారం. అంతేగాక లంకతో టీ20 సిరీస్‌కు రాహుల్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది.

## శ్రీలంక పర్యటనకు హార్దిక్ పాండ్యా దూరం!



శ్రీలంక పర్యటనకు ముందు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా వ్యక్తిగత కారణాలతో శ్రీలంకతో వన్డే సిరీస్‌కు దూరం కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ విషయాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)కి హార్దిక్ పాండ్యా తెలియజేసినట్లు జాతీయ మీడియా పేర్కొంది. బీసీసీఐ కూడా హార్దిక్ పాండ్యాకు అనుమతిచ్చినట్లు తెలుస్తోంది. గాయంతో వన్డే ప్రపంచకప్ 2023 మధ్యలోనే జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా.. అప్పటి నుంచి మళ్లీ వన్డే ఫార్మాట్ ఆడలేదు. వన్డే సిరీస్‌కు దూరమైన శ్రీలంకతో టీ20 సిరీస్‌కు హార్దిక్ పాండ్యా అందుబాటులో ఉంటాడని ఓ జాతీయ ఛానెల్ పేర్కొంది. మరోవైపు ఈ పర్యటనకు విరాట్ కోహ్లీతో పాటు రోహిత్ శర్మ కూడా దూరంగా ఉండే అవకాశం ఉంది. దాంతో భారత జట్టును కేఎల్ రాహుల్ నడిపించే ఛాన్స్ ఉంది. గౌతమ్ గంభీర్ ఈ పర్యటనతోనే టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. అతను ఈ పర్యటనకు పూర్తి స్థాయి జట్టు అందుబాటులో ఉండాలని కోరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లీ, జస్‌ప్రీత్ బుమ్రాలను ఈ పర్యటనకు ఎంపిక చేయాలని బీసీసీఐని కోరినట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎక్కువగా సమయం లేకపోవడం.. సన్నాహకానికి కావాల్సిన వన్డే సిరీస్‌లు కూడా షెడ్యూల్ చేయకపోవడంతో ఈ పర్యటన నుంచే ప్రిపరేషన్స్ మొదలుపెట్టాలని గంభీర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. గంభీర్ మంగళవారం భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో సమావేశమవుతాడని బోర్డు వర్గాలు పేర్కొన్నాయి. ఈ పర్యటనలో భారత్ 3 వన్డేలు, 3 టీ20లు ఆతిథ్య శ్రీలంకతో ఆడనుంది. ఈ రెండు ఫార్మాట్లకు సంబంధించిన జట్లను బీసీసీఐ మంగళవారం ప్రకటించే అవకాశం ఉంది.



# అమ్మ కోరికను తీరుస్తున్న జాన్వీ కపూర్..!

అలనాటి అందాల తార స్వర్గీయ శ్రీదేవి ముద్దుల కూతురైన జాన్వీ కపూం పలు బాలీవుడ్ సినిమాలలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే శ్రీదేవికి తన కూతురు హిందీ సినిమాలతో పాటు తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా నటించి పాపులర్ హీరోయిన్ గా ఎదగాలని చాలా కోరకగా ఉండేదట. జాన్వీకపూర్ కూడా ఆ సమయం కోసం వేచి చూసేది. ఎట్టకేలకు తెలుగులో ఎన్టీఆర్ ) కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం సినిమాలో కథానాయకురాలిగా అంగీకరించింది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 27 న రిలీజ్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.ఇక రెండో సినిమాగా ఇటీవల రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో ( 16) నూతన నిర్మాత కిలారు సతీష్ కుమార్ నిర్మించే చిత్రంలో కూడా జాన్వీకపూరే హీరోయిన్ గా చేస్తుంది. ఈ సినిమా బృందం ఇటీవలే పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. ఈ చిత్రం షూటింగ్ త్వరలోనే పట్టాలెక్కనుంది. ఈ సినిమాలో కన్నడ శివరాజ్ కుమార్ కూడా ఓ ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారని అంటున్నారు. దీంతో పాటు విజయ్ సేతుపతి కూడా ఈ చిత్రలో నటిస్తున్నాడని అంటున్నారు. క్రీడా నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన కథా చర్చలు ప్రారంభమయ్యాయి. జాన్వికపూర్ ఈ రెండు సినిమాలతో పాటు మరో సినిమాను కూడా ఒప్పుకుంది. హీరో నాని సరసన ఓ చిత్రంలో నటించడానికి జాన్వీ అంగీరించింది. నాని హీరోగా నటించిన దసరా వంటి మాస్ బ్లాక్‌బాస్టర్ చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీకాంత్ ఓదెల ( ఈ సినిమాకు దర్శకుడు. దసరా చిత్రాన్ని నిర్మించిన సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటివరకు జాన్వీ కపూర్ తెలుగులో మూడు సినిమాలలో హీరోయిన్ గా నటించబోతున్నదని తెలుస్తుంది. సో..తను టాలీవుడ్‌లో బిజీ కావాలన్న తన తల్లి శ్రీదేవి కోరిక జాన్వీకపూర్ ఇప్పుడు తీరుస్తుంది.



# ధనుష్ స్టన్నింగ్ లుక్‌తో రాయన్ ట్రైలర్ అనౌన్స్‌మెంట్


కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం రాయన్ స్వీయ దర్శకత్వంలో ధనుష్ హీరోగా నటిస్తోన్న ఈ చిత్రం నార్త్ మద్రాస్ బ్యాక్ డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా వస్తోంది. రాయన్ తెలుగు, తమిళ భాషల్లో జులై 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా ట్రైలర్ అప్‌డేట్ అందించారు. ఇవాళ సాయంత్రం 6 గంటలకు హై ఓల్టేజీ రాయన్ ట్రైలర్‌ను లాంచ్ చేస్తున్నట్టు ప్రకటిస్తూ ధనుష్ స్టన్నింగ్ లుక్ ఒకటి విడుదల చేశారు మేకర్స్. ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే రాయన్ ఫస్ట్ లుక్‌తోపాటు ఎస్‌జే సూర్య, హీరో ధనుష్ స్టన్నింగ్ లుక్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ మూవీలో అపర్ణ బాలమురళి, దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. రాయన్‌లో విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్, విష్ణువిశాల్, కాళిదాస్ జయరామన్, సందీప్ కిషన్, సెల్వ రాఘవన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. డీ50వ గా వస్తోన్న ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగులో ఏసియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పీ రిలీజ్ చేయనుంది.

# నకంటే చిన్నవాడితో ప్రేమలో పడిన నయనతార

ప్రమోషన్లకు రాదు, స్టార్ హీరోలను కూడా లెక్కచేయదు అనే అభిప్రాయాలు నయనతారపై చాలామందిలో ఉన్నాయి. కానీ ఆమె మాత్రం కథ నచ్చితే చిన్న హీరోల పక్కన కూడా చేయడానికి వెనుకాడదు. ఇది నయనతారలోని ఇంకో యాంగిల్ అనొచ్చు. రీసెంట్‌గా నయన్ ఓ సినిమా ఒప్పుకుంది. ఈ సినిమాకు హీరో కెవిన్‌రాజ్. తమిళ బిగ్‌బాస్‌తో ఇతను లైమ్‌లైట్‌లోకొచ్చాడు. ఈ సినిమాను నయన్ భర్త విఘ్నేశ్ నిర్మించనున్నాడట. విష్ణు ఇడవన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం కానున్నాడు. ఇందులో నయన్ పాత్ర గురించి ఆసక్తికరమైన విషయాలు వెలుగుచూస్తున్నాయి. కథ రీత్యా ఇందులో నయన్ హీరోకంటే వయసులో పెద్ద అట. కానీ.. చిన్నవాడైన హీరోను లవ్ చేస్తుందట. ఈ కథ నచ్చే నయన్ చేయడానికి ఒప్పుకుందని తెలుస్తోంది. ఏదేమైనా తాను హీరోగా నటిస్తున్న సినిమాలో నయనతార వంటి సూపర్‌స్టార్ హీరోయిన్ కావడంతో కెవిన్‌రాజ్ ఆనందానికి పట్టపగ్గాల్లేవట.

# బలగం చూసి ప్రియదర్శి ఫ్యాన్ అయిపోయా: హీరో నాని

ప్రియదర్శి, నభా నటేష్ జంటగా నటిస్తున్న చిత్రం 'డార్లింగ్'. అశ్విన్ కె రామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కె.నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో నాని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఈ సినిమా ట్రైలర్ చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంది. ఈ మధ్య యాక్షన్ సినిమాలు ఎక్కువై పోయి లవ్‌స్టోరీస్ మిస్ అవుతున్నాం. ఆ లోటును ఈ సినిమా తీరుస్తుంది. ఈ సినిమా కాన్సెప్ట్ అదిరిపోయింది. ఈ కథ వినగానే కామెడీ ఏ స్థాయిలో ఉంటుందో అర్థమైంది. ప్రియదర్శి నాకు ఎంతో ఇష్టమైన వ్యక్తి. 'హాయ్ నాన్న' షూటింగ్ టైమ్‌లో గోవాలో నాకు అద్భుతమైన కంపెనీ ఇచ్చాడు. అతని నటన, ఎంచుకునే పాత్రలు చాలా బాగుంటాయి. ప్రియదర్శి అమాయకత్వంలో మంచి అల్లరి ఉంటుంది. 'బలగం' సినిమా చూసి ఆయన ఫ్యాన్ అయిపోయా. నా సొంత నిర్మాణ సంస్థలో ప్రియదర్శితో ఓ సినిమా చేయబోతున్నా' అన్నారు. ప్రియదర్శి మాట్లాడుతూ 'ఈ జనరేషన్ హీరోల్లో నేను నానిని స్ఫూర్తిగా తీసుకుంటా. ప్రతిభ ఉంటే ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకున్నా ఇండస్ట్రీలో రాణించవొచ్చని ఆయన నిరూపించారు. 'డార్లింగ్' అద్భుతమైన కథ. ఇందులోని కొత్తదనం బాగా నచ్చింది' అన్నారు. 'ఇది నాకు సినిమా కాదు. ఒక ఎమోషన్. చాలా టఫ్ టైమ్‌లో ఉన్నప్పుడు ఈ అవకాశం వచ్చింది. డ్రీమ్‌రోల్ చేశాననే సంతృప్తి మిగిలింది' అని నభా నటేష్ చెప్పింది. టీమ్ అందరి సహకారంతో సినిమా అద్భుతంగా వచ్చిందని నిర్మాత చైతన్య రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.






Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com